Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 210 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 26-08-2025 పేజీలు :12 వెల :2/-

## బ్యాంకులలో సిసి కెమెరాలను, వాల్ సెన్సార్ లను ఏర్పాటు చేసి

# భద్రతను బలోపేతం చేయాలి..

- బ్యాంకుల భద్రతా చర్యలపై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బ్యాంకర్లతో సమావేశం..
- సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బ్యాంకులు, పోలీస్ శాఖ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..
- ఖాతాదారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఓటిపి పిన్ పాస్‌వర్డ్‌లు ఇతరులకు చెప్పరాదు..

సత్యమేవ జయతే - సంగారెడ్డిజిల్లా

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సోమ వారు నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ బ్యాంక్ లకు చెందిన మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్లతో బ్యాంకుల భద్రత పై సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బ్యాంక్ లలో భద్రత, సైబర్ నేరాలలో రీఫండ్ ప్రక్రియలో స్పందించవలసిన తీరు, సైబర్ మోసగాళ్ల ఖాతాల ఓపెయింగ్ లో తీసుకోవలసిన చర్యల గురించి బ్యాంకర్స్ తో చర్చించారు ప్రతి బ్యాంకులో ప్రధానంగా సిసిటీవి కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని, సిసి కెమెరాలు సెన్సార్ మోషన్ ఉ ఒడే విధంగా చూడాలని, సెక్యూరిటీ అలారమ్స్ పనిచేస్తున్నాయ లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు.






లైసెన్స్ ఆయుధాలు కలిగిన సిబ్బందిని సెక్యూరిటీ గా నియమించుకోవాలని అన్నారు. బ్యాంక్ నుండి పోలీసు స్టేషన్ ఎంత దూరంలో ఉందని, పోలీసు స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్స్ తదితర వివరాలను సిబ్బంది తెలుసుకొని ఉ ఒండాలని అన్నారు. తరుచూ సెక్యూరిటీ అడిట్స్ జరిగే విధంగా చూడాలని, ఆధునిక సాంకేతికతను కలిగిన సెన్సార్ లను బ్యాంక్ లలో అమార్చాలని, విలువైన సమాచారాన్ని అందరితో షేర్ చేయవద్దని సూచించారు. అత్యవసర సమయాలలో డైల్ 100 చేయాలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి, బ్యాంక్ అధికారులు ఓటీపీలు అడగరని, అనవసర లింక్స్ షేర్ చేయరని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త అకౌంటు ఓపెనింగ్ కోసం వచ్చిన వ్యక్తుల ఫోన్ నంబర్స్, ఆధార్ తదితర వివరాలను అడిగిన తర్వాతనే ఖాతాను ఓపెన్ చేయాలని సైబర్ నేరగాళ్ల తప్పుడు ఫోన్ నెంబర్స్ తో అమాయక ప్రజల పేర్లతో ఖాతాలను తెరిచి, వివిధ రకాల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలలో బాధితులకు అంధించే రీఫండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రీఫండ్ ప్రక్రియలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. వివిధ రకాల బ్యాంక్, ఏటీఎం దొంగతనాలు, సైబర్ నేరాలకు సంబంధించి కేసు స్టడీ లను చెపుతూ.. అప్రమత్తంగా ఉండాలనై అదే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాల గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ మీటింగ్ నందు డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, వివిధ బ్యాంక్ లకు చెందన సుమారు 100 మంది మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.



రష్యాలో భారతీయ కార్మికులకు

## భారీ డిమాండ్..

**కీలక రంగాల్లో ఉద్యోగాలకు ఆహ్వానం!**

- రష్యాలో భారతీయులకు ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుదల
- ముఖ్యంగా మెషినరీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్
- రష్యన్ కంపెనీలు భారత నైపుణ్యంపై ఆసక్తి చూపుతున్నాయని వెల్లడి
- ఇప్పటికే నిర్మాణం, టెక్స్‌టైల్ రంగాల్లో వేలాది మంది భారతీయులు
- రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ కీలక విషయాలు వెల్లడి

**రష్యా :** రష్యాలో భారతీయ నిపుణులకు, కార్మికులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సంప్రదాయ రంగాలతో పాటు ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి కీలకమైన విభాగాల్లోనూ రష్యన్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడానికి అధిక ఆసక్తి చూపుతున్నాయి. ఈ విషయాన్ని రష్యాలో భారత రాయబారిగా వ్యవహరిస్తున్న వినయ్ కుమార్ స్వయంగా వెల్లడించారు. ఆయన ఇటీవల రష్యా ప్రభుత్వ వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ కీలక విషయాలను పంచుకున్నారు. రష్యాలో మానవ వనరుల అవసరం ఉందని, అదే సమయంలో భారత్‌లో నైపుణ్యం కలిగిన మానవశక్తి అందుబాటులో ఉందని వినయ్ కుమార్ తెలిపారు. "ప్రస్తుతం రష్యా చట్టాలు,

మిగితా 2లో

- పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక
- అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్
- ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ పాలన అంటూ విశ్లేషణ
- ఎన్నికల్లో రిగ్గింగ్, చట్టసభలు పూర్తిగా నిర్వీర్యం
- తన పదవీకాలాన్ని తానే పొడిగించుకున్న సైన్యాధిపతి
- ప్రధాని, పార్లమెంట్ కేవలం నామమాత్రమేనని

## సైన్యం చేతిలో పాకిస్థాన్..

# ప్రధాని ఓ కీలుబొమ్మే




గతంలో సైనిక పాలకులు రక్తపాతం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోగా, ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఎలాంటి ఆర్భాటం లేకుండానే దానిని సొంతం చేసుకున్నారని ఒక నివేదిక సంచలన విషయాలు వెల్లడించింది. ఆయన ప్రజాస్వామ్య ముసుగులో ఆధునిక నియంతృత్వాన్ని పరిపూర్ణం చేశారని పేర్కొంది. పౌర ప్రభుత్వాన్ని కీలుబొమ్మగా మార్చి, దేశంలో అప్రకటిత సైనిక పాలన సాగిస్తున్నారని జియోపొలిటికల్ విశ్లేషకుడు మాటియో బియాంచి 'యూరోపియన్ టైమ్స్'లో రాసిన కథనంలో విశ్లేషించారు. మాటియో బియాంచి కథనం ప్రకారం, 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అసిమ్ మునీర్ వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకునే

మిగితా 2లో

## 'రాముడు లేడు, రామాయణం లేదు' అంటూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది కాంగ్రెస్ పార్టీనే: బండి సంజయ్

- రాముడిని అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్న బండి సంజయ్
- అయోధ్య రామ మందిరంకు కాంగ్రెస్ దశాబ్దాల పాటు అడ్డుపడిందని మండిపాటు
- తమకు రాముడంటే అత్యంత విశ్వాసమని



2లో

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు

- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- హైదరాబాద్, హన్మకొండ, జనగాం తదితర జిల్లాల్లో వర్షాలు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్



2లో



## వారంలో మరింత యూరియా

హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ఎంపీలు కేంద్రం పై తీసుకువచ్చిన ఒత్తిడితో ఈ వారం రోజుల్లో రాష్ట్రానికి 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందే అవకాశం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మం త్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా రాష్ట్రానికి వచ్చిన వెం టనే డిమాండుకు అనుగుణంగా జిల్లాలకు పంపిణీ చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీచేశారు. ఇతర దేశాల నుంచి యూరియా తెప్పించి, రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయడంలో కేంద్రం ఘోర విఫలమైందన్నారు. కేంద్ర వైఫల్యాలను రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నాలను రైతులు అర్థం చేసుకున్నారని తెలిపారు. %-% కేంద్రం తరపున రాష్ట్ర రైతాంగానికి యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి చింతిస్తున్నట్లు మంత్రి తుమ్మల విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారంగా రావాల్సిన యూరియాను వెంటనే తెప్పించేందుకు ఎంత వరకైనా పోరాడుతామన్నారు. రామగుండం ఫెర్టిలైజర్ నుంచి రావాల్సిన యూరియాను తెప్పించడానికి ఇప్పటికే సదరు కంపెనీ ఎండీతో మాట్లాడిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఇప్పటికే పాత నిల్వలతో కలుపుకొని 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించినట్లు మంత్రి తుమ్మల వివరించారు.

కేంద్రం అసమర్ధత కారణంగా ఏర్పడ్డ యూరియా కొరతపై, జిల్లాల్లో రైతుల ఆందోళనల నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రైతాంగానికి ఆరు పేజీల బహిరంగ లేఖ విడుదల చేశారు. ఇటీవల యూరియా కొరతపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందిస్తూ సాగుతున్న రైతుల ఆందోళనలు, చెప్పులు పెట్టి క్యూ లైన్ లు ఉండడంపై ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శల్లో వాస్తవాలను బహిరంగలేఖలో వివరించారు.

# ఉస్మానియా వర్శిటీకి గొప్ప చరిత్ర ఉంది

హైదరాబాద్: ఉస్మానియా వర్శిటీని సందర్శించాలని ఓయూ విసి కుమార్ ఆహ్వానించారని సిఎం రేవంత్ రెడ్డి (%=వఝుత్ప్ర =వ౨౨౨%) తెలిపారు. ఓయూ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని కోరారని అన్నారు. ఉస్మానియా వర్శిటీలో పలు అభివృద్ధి పనులకు సిఎం శ్రీకారం చుట్టారు. 90 కోట్లతో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్ రెడ్డి, కోదండరామ్, ఓయూ విసి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ..ఉస్మానియా వర్శిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని, ఉస్మానియా వర్శిటీ, తెలంగాణ అవిభక్త కవలలు లాంటివి అని తెలియజేశారు. పివి నరసింహరావు, చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి ఉస్మానియా వర్శిటీ నుంచి వచ్చిన వారేనని, తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా, ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్శిటీ అని కొనియాడారు.చదువుతో పాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియా వర్శిటీయేనని, యాదయ్య.. తెలంగాణ సాధన కోసం అమరులయ్యారని అన్నారు. ఐపిఎస్, ఐఎఎస్ లను (%ఖూా,ఖూా%) అందించింది ఉస్మానియా వర్శిటీనని, ఉస్మానియా వర్శిటీకి గొప్ప చరిత్ర ఉందని, వందేళ్ల ఓయూకు విసిగా దళితుడిని నియమించింది ప్రభుత్వమేనని చెప్పారు. గత పాలకులు కుట్రపూరితంగా ఓయూ నిర్వీర్యం చేయాలని చూశారని మండిపడ్డారు. ఉస్మానియా వర్శిటీలో చదువుకున్న వారికి చాలా అవకాశాలు వచ్చాయని, యువ నాయకత్వం దేశానికి అవసరం ఉందని అన్నారు. దేశానికి అతిపెద్ద సంపద యువతేనని, ఉస్మానియా వర్శిటీలో చదువులకే కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలను గంజాయి పట్టి పీడిస్తున్నాయని, సమాజంలో గంజాయి, డ్రగ్స్ విస్తరించిందని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒయుకు విసిగా దళితుడిని నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. కేవలం కులం మాత్రమే కాకుండా నైపుణ్యాన్ని చూసి ప్రొఫెసర్ కుమార్‌ను విసిగా నియమించామని తెలిపారు. యూనివర్సిటీల ఉపకులపతులు, విద్యా కమిషన్, ఇతర పదవుల్లోనూ సామాజిక న్యాయాన్ని పాటించామని చెప్పారు.

**ఉస్మానియా వర్సిటీని ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తా**

ఉస్మానియా యూనివర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయమని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ రెండు అవిభక్త కవలలు లాంటివని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా, ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్సిటీయే అని పేర్కొన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియానే అని, ఈ వర్సిటీ ఐపీఎస్, ఐఎఎస్‌లను అందించిందని చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఒక అద్భుతమైన విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఇంజనీరింగ్ నిపుణులు, విద్యా శాఖ నిపుణలతో ఒక కమిటీని నియమించి సమగ్రమైన అంచనాలు రూపొందించాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాను సిఎం ఆదేశించారు. స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల ప్రమాణాలకు మించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైనా కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. విద్యా రంగానికి ఈ ఏడాది 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని.. ఉస్మానియా కోసం వెయ్యి కోట్లు ఖర్చు చేయటం పెద్ద సమస్య కాదని అన్నారు. సకల వసతులు చేకూర్చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, నిధులు సమకూర్చేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. గత పాలకులు కుట్రపూరితంగా ఒయును నిర్వీర్యం చేయాలని చూశారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒయు చరిత్ర ఆగిపోవద్దని ఆకాంక్షిన రేవంత్ రెడ్డి%౫ా% ఈ ప్రాంత చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఒయు నిటారుగా నిలబడాలని వ్యాఖ్యానించారు. రాష్ట్ర సాధనలో ముందు భాగంలో నిలబడిన ఈ యూనివర్సిటీని గాలికొదిలేయడం సరికాదనిపూర్తి డీపీఆర్‌లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

**డిసెంబర్‌లో మళ్లీ ఆర్ట్ కాలేజీ వద్ద సభ**

డిసెంబర్‌లో మళ్లీ ఆర్ట్ కాలేజీ వద్ద సభ పెడితే తాను హాజరవుతానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాను వచ్చే రోజు క్యాంపస్‌లో ఒక్క పోలీస్ కూడా ఉండొద్దని డిజిపి, నగర కమిషనర్‌ను ఆదేశించారు. విద్యార్థులను నిరసన చేసుకోనివ్వండంటూ పోలీసులకు సూచించారు. ఒకవేళ విద్యార్థులు తనను అడ్డుకుని ప్రశ్నిస్తే చిత్తశుద్ధితో సమాధానం చెబుతానని స్పష్టం చేశారు. డిసెంబర్‌లో సభ పెట్టి ఒయుకు కావాల్సిన అన్ని పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తాను ఎక్కడి నుంచో రాలేదని, ప్రజలందరూ ఆశీర్వదిస్తేనే ముఖ్యమంత్రిని అయ్యానని తెలిపారు. సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని చెప్పారు.

తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఒయు విద్యార్థులు, నాయకులు త్యాగాలు చేశారనినిస్వార్థ పోరాటాలు, ఉద్యమాలు సమజానికి మేలు చేస్తూ చరిత్రలో నిలిచిపోతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సమాజానికి సమస్యలున్నా, సంక్షోభం వచ్చినా మొదట చర్చ జరిగేది, ధిక్కారస్వరన్ని వినిపించేది, పరిష్కార మార్గాలు వెతికేదీ ఉస్మానియానేనని వివరించారు. ఉస్మానియా వర్సిటీ 108 ఏళ్ల చరిత్రలో ఒయులో సామాజిక న్యాయాన్ని అమలు చేశామని చెప్పారు. వర్సిటీలు ఉద్యోగులు, అధికారులను ఉత్పత్తి చేయడానికి మాత్రమే కాదు అని, తెలంగాణ పునర్నిర్మాణానికి అవసరమైన మేధాసంపత్తిని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

# సైన్యం చేతిలో పాకిస్థాన్.. ప్రధాని ఓ కీలుబొమ్మే

లక్ష్యంతో 2024 సాధారణ ఎన్నికలను పాక్ చరిత్రలోనే అత్యంత అనుమానాస్పదంగా నిర్వహించారు. సైన్యం చెప్పినట్లు నడుచుకునే విధేయులైన రాజకీయ నాయకులను అధికారంలో కూర్చోబెట్టారు. దీంతో, దేశ పార్లమెంట్ సైనిక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే ఒక కమిటీగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు. అధికార పీఠంపై షరీఫ్‌లు, భుట్టో-జర్దారీ కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు కేవలం సైనిక పాలనకు పౌర ముసుగు వేయడానికే పరిమితమయ్యారని బియాంచి విశ్లేషించారు. నిజమైన అధికారం మొత్తం మునీర్ చేతుల్లోనే ఉందని, దేశంలో కీలక నిర్ణయాలన్నీ సైనిక ప్రధాన కార్యాలయంలోనే తీసుకుంటారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను సైతం పౌర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా, నేరుగా సైన్యం నియంత్రణలో ఉండే 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) ద్వారా నడిపిస్తున్నారని వివరించారు.మునీర్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నారని ఆ నివేదిక తెలిపింది. 2025 మే నెలలో ఆయనకు 'ఫీల్డ్ మార్షల్' హోదా కల్పించారు. పాక్ సైన్యంలో పనిచేస్తున్న ఏ చీఫ్‌కు ఇప్పటివరకు ఈ హోదా దక్కలేదు. అంతేకాకుండా, దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'హిలాల్-ఎ-జురత్'ను కూడా ఆయనే స్వీకరించారు. ఆర్మీ చీఫ్‌కు పైఅధికారి ఎవరూ ఉండనందున, ఇది తనకు తాను ఇచ్చుకున్న బహుమతి లాంటిదని బియాంచి అభిప్రాయపడ్డారు. ఇక 2024 నవంబర్‌లో, తన మూడేళ్ల పదవీ కాలాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ పార్లమెంట్‌లో ఒక బిల్లును ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదింపజేశారు. ప్రజాస్వామ్య ముసుగును కాపాడుతూనే, ఎన్నికలు, పార్లమెంట్, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లోపల డొల్లగా మార్చారని ఆ నివేదిక పేర్కొంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక దేశాధినేతగా కాకుండా, మునీర్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారనిమాటియోబియాంచి తనకథనంలో ముగించారు.

# గతంలో ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం వారిని అవమానించడమే!: లేళ్ల అప్పిరెడ్డి

- దివ్యాంగుల పెన్షన్లను అడ్డగోలుగా తొలగిస్తున్నారంటూ అప్పిరెడ్డి మండిపాటు
- ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరిస్తోందని విమర్శ
- తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరిక

రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లను అడ్డగోలుగా తొలగిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. లక్షకు పైగా పెన్షన్లు రద్దు చేసి ప్రభుత్వం తన కర్కశత్వాన్ని చాటుకుందని ఆయన ఆరోపించారు. తొలగించిన పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివ్యాంగుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం దారుణమని అప్పిరెడ్డి అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడైనా ఇంత పెద్ద సంఖ్యలో పెన్షన్లు తొలగించారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు సర్కార్ మానసిక వైకల్యంతో బాధపడుతోందని... అందుకే లక్షలాది మంది దివ్యాంగుల ఉసురు తీస్తున్నారని ఆయన విమర్శించారు. పల్నాడు జిల్లాలో పెన్షన్ కోల్పోయిన రామలింగారెడ్డి మరణాన్ని ప్రభుత్వ హత్యగా పరిగణిస్తున్నామని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు చేస్తున్న ప్రభుత్వం, కనీసం దివ్యాంగులకు పెన్షన్లు కూడా ఇవ్వలేకపోతోందని అప్పిరెడ్డి దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్కరికైనా కొత్తగా పెన్షన్ ఇచ్చారా? కనీసం నడవలేని స్థితిలో ఉన్నవారికి కూడా పెన్షన్లు ఎలా తొలగించగలిగారు? అని నిలదీశారు. గతంలో దివ్యాంగులకు ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం ఆ వైద్యులను అవమానించడమేనని అన్నారు. మూడు హెలికాప్టర్లలో తిరిగే ప్రభుత్వ పెద్దలకు పేదల కష్టాలు కనిపించడం లేదని అన్నారు. దివ్యాంగులను ఆదుకునేందుకు తమ పార్టీ నాయకురాలు ఉషశ్రీ చరణ్ ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూసి పెన్షన్లను నిలిపివేయడం దుర్మార్గమని, ఈ విధానాన్ని వెంటనే మార్చుకోవాల ని ఆయన హితవు పలికారు.

# అసలు రోజుకు ఎన్ని కప్పుల కాఫీని తాగాలి..?



రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు చాలా మంది టీ, కాఫీ వంటి పానీయాలను సేవిస్తుంటారు. టీ ప్రియులు కొందరు ఉంటే, కాఫీ అంటే ఇష్టపడే వారు కొందరు ఉంటారు. అయితే కాఫీ గురించి కొన్ని విషయాలను వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం మంది తాగుతున్న పానీయాల జాబితాలో కాఫీ మొదటి స్థానంలో ఉంది. కాఫీని సేవించడం వల్ల ఉదయాన్నే శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. బద్దకం పోతుంది. చురుగ్గా, యాక్టివ్‌గా ఉంటారు. కాఫీలో అనేక సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కాఫీలో కెఫీన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది నిద్రను ప్రేరేపించే అడినోసిన్ అనే హార్మోన్ విడుదలను అడ్డుకుంటుంది. అందువల్ల కాఫీని సేవిస్తే నిద్ర రాదు. మత్తు వదిలిపోతుంది. కాఫీని సేవించడం వల్ల డోపమైన్, నోరెపైన్‌ఫ్రైన్ అనే న్యూరో ట్రాన్స్‌మిటర్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి అప్రమత్తతను పెంచుతాయి. మూడ్ మారేలా చేస్తాయి.

**కొవ్వు కరిగేందుకు..**కాఫీని సేవించడం వల్ల శరీరంలో అడ్రినలిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల శరీరంలో ఉన్న కొవ్వు కరుగుతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. అందుకనే చాలా మంది అథ్లెట్లు వర్కవుట్ చేసేందుకు ముందుగా కాఫీని సేవిస్తుంటారు. దీంతో ఎక్కువ సేపు వ్యాయామం చేసినా శ్రమ అనేది అనిపించకుండా ఉంటుంది. నీరసం, అలసట ఉండవు. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారికి కూడా కాఫీ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. కాఫీ వల్ల మెటబాలిజం పెరిగి క్యాలరీలు ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. అయితే కాఫీలో చక్కెర కలపకుండా తాగాలి. లేదా బ్లాక్ కాఫీని తాగాలి. దీని వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

**షుగర్ ఉన్నవారు..ద**కాఫీలో అనేక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. క్లోరోజెనిక్ యాసిడ్, క్వినైడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ కాఫీని చక్కెర లేకుండా తాగాలి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. కాఫీలో ఉండే కెఫీన్ అనేక నాడీ సంబంధ సమస్యలను సైతం తగ్గిస్తుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా పార్కిన్సన్స్, అల్జీమర్స్ వంటి వ్యాధుల నుంచి బయట పడేలా చేస్తుంది. కాఫీని తాగడం వల్ల లివర్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని తేలింది. అలాగే ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ ఉన్నవారు కాఫీని తాగుతుంటే ఫలితం ఉంటుంది.

**ఎన్ని కప్పులు తాగాలి..?** కాఫీని రోజూ పరిమిత మోతాదులో సేవిస్తుంటే గుండె పోటు రాకుండా చూసుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే కాఫీని రోజుకు ఎన్ని కప్పులు సేవించాలి..? అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు వైద్యులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. ఒక కప్పు కాఫీలో సుమారుగా 100 మిల్లీగ్రాముల కెఫీన్ ఉంటుంది. మన శరీరానికి రోజుకు 400 మిల్లీగ్రాముల వరకు కెఫీన్‌ను తీసుకోవచ్చు. అంతకు మించకూడదు. కనుక రోజుకు 4 కప్పుల వరకు కాఫీని తాగవచ్చు. అయితే కాఫీని 4 కప్పులు తాగితే మాత్రం ఇక టీ తాగకూడదు. ఎందుకంటే అందులోనూ కెఫీన్ ఉంటుంది కనుక శరీరంలో కెఫీన్ మోతాదు పెరుగుతుంది. టీ, కాఫీ ఏది తాగినా సరే రోజువారి కెఫీన్ మోతాదు మించకుండా చూసుకోవాలి. అప్పుడే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి.

# అసలు జంక్ ఫుడ్ అంటే ఏమిటి..? దీన్ని తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..?

సాయంత్రం అయిందంటే చాలు.. చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. వేడి వేడిగా నూనెలో వేయించి తీసే పకోడీలు, పునుగులు, బజ్జీల వంటి వాటితోపాటు పిజ్జాలు, బర్గర్స్, చాట్, చిప్స్ వంటివి తినేందుకు ఇష్టపడుతుంటారు. సాయంత్రం సమయంలో సహజంగానే చాలా మందికి కాస్త ఆకలిగా అనిపిస్తుంది. దీంతో జంక్ ఫుడ్‌ను తిని పొట్ట నింపుకుంటారు. అయితే వాస్తవానికి ఇలా జంక్ ఫుడ్‌ను తరచూ తినడం అసలు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. జంక్ ఫుడ్ అంటే.. అత్యధికంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు అని అర్థం. ఇవి క్యాలరీలను అధికంగా ఇస్తాయి. పోషకాలు అసలు ఏమాత్రం ఉండవు. విటమిన్లు, మినరల్స్, ఫైబర్ వంటి పోషకాలు ఈ పదార్థాల్లో ఉండవు.

**తీవ్రమైన అలసట, నీరసం..**

జంక్ ఫుడ్ అంటే యువతకు పిజ్జాలు, బర్గలు, ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్, శీతల పానీయాలు, చాక్లెట్లు, కేకులు గుర్తుకు వస్తాయి. కానీ బజ్జీలు, సమోసాలు వంటివి కూడా జంక్ ఫుడ్ కిందకే వస్తాయి. అవేమో విదేశీ జంక్ ఫుడ్, ఇవి స్వదేశీ జంక్ ఫుడ్ అన్నమాట. వాటికి, వీటికి పెద్ద తేడా ఉండదు. వేటిని తిన్నా కూడా ఆరోగ్యానికి హానికరమే. జంక్ ఫుడ్ వాస్తవానికి చాలా రుచిగా ఉంటుంది. కనుకనే చాలా మంది ఆ రుచికి దాసోహం అంటారు. తిన్న కొద్దీ తినాలపిస్తుంది. అందుకు కారణం వాటిల్లో వాడే పదార్థాలే అని చెప్పవచ్చు. వాటి వల్ల ఆరోగ్యంపై తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడుతాయి. జంక్ ఫుడ్‌లో రిఫైన్ చేయబడిన పిండి పదార్థాలు, చక్కెరలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను అమాంతం పెంచేస్తాయి. దీని వల్ల కణాలకు త్వరగా గ్లూకోజ్ లభించదు. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్‌కు దారి తీస్తుంది. తీవ్రమైన అలసట, నీరసం, బద్దకం కూడా ఉంటాయి. అందుకనే కొందరు జంక్ ఫుడ్ తిన్న వెంటనే బద్దకంగా కనిపిస్తారు.

**జీర్ణ సమస్యలు..**

జంక్ ఫుడ్‌లో ఫైబర్ అసలే ఉండదు. ఉన్నా చాలా తక్కువ మొత్తంలో ఉంటుంది. అందువల్ల అలాంటి ఫుడ్స్‌ను తింటే జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. జంక్ ఫుడ్‌లో కొవ్వులు అత్యధిక స్థాయిలో ఉంటాయి. ఇవి జీర్ణం అయ్యేందుకు చాలా సమయం పడుతుంది. దీంతో అజీర్తి వస్తుంది. పైగా ఈ కొవ్వులు శరీరంలో అధికంగా చేరితే క్యాలరీలు చేరి బరువు పెరుగుతారు. జంక్ ఫుడ్‌ను తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు అసాధారణ రీతిలో ఉంటాయి. దీంతో అది మూడ్‌పై కూడా ప్రభావం చూపిస్తుంది. ఏకాగ్రత దెబ్బ తింటుంది. ఏ పనిపై దృష్టి పెట్టలేకపోతారు. జ్ఞాపకశక్తి సైతం నశిస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం జంక్ ఫుడ్‌ను తినడం వల్ల తీవ్రమైన డిప్రెషన్, ఆందోళన బారిన పడతారని తేలింది. ఇది మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.

**డయాబెటిస్, హార్ట్ ఎటాక్..**

జంక్ ఫుడ్‌ను తింటే వాటిల్లో ఉండే చక్కెర, పిండి పదార్థాల కారణంగా రక్తంలో ఇన్సులిన్ స్థాయిలు అమాంతం పెరుగుతాయి. దీంతో హార్మోన్లలో తీవ్రమైన మార్పులు వస్తాయి. ఇది శరీరంలో అంతర్గతంగా వాపులకు దారి తీస్తుంది.

మొటిమలకు సైతం కారణమవుతుంది. మీకు సడెన్‌గా మొటిమలు వస్తున్నాయంటే మీరు జంక్ ఫుడ్‌ను అధికంగా తింటున్నారేమో చెక్ చేసుకోండి. ఈ ఫుడ్‌ను ఎక్కువగా తింటుంటే ఆ అలవాటును మానే ప్రయత్నం చేయండి. దీంతో మొటిమలు వాటంతట అవే తగ్గిపోతాయి. అలాగే జంక్ ఫుడ్‌ను తరచూ అధికంగా తినడం వల్ల బరువు పెరిగి టైప్ 2 డయాబెటిస్ బారిన పడే అవకాశాలు ఉంటాయి. ఈ ఫుడ్‌లో సోడియం అధికంగా ఉంటుంది కనుక ఇది కిడ్నీలపై ప్రభావం చూపిస్తుంది. దీంతో దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ అధికంగా చేరి రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడుతాయి. ఇది గుండె పోటుకు కారణమవుతుంది. కనుక జంక్ ఫుడ్‌ను తింటున్నవారు ఇప్పటికైనా ఆ ఆహారాలను తినడం తగ్గించాలి. లేదంటే తీవ్ర దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# ప్రధాని మోదీ డిగ్రీ వివరాలు చెప్పనక్కర్లేదు : సీఐసీ ఆదేశాలను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

అనుమతించాలంటూ నీరజ్ అనే వ్యక్తి చేసిన ఆర్టీఐ దరఖాస్తు మేరకు సీఐసీ 2016లో ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఈ ఉత్తర్వులపై హైకోర్టు 2017లోనే స్టే విధించింది. విచారణ సందర్భంగా ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. విద్యార్థుల రికార్డులను విశ్వాసంతో భద్రపరిచే బాధ్యత తమపై ఉందని, వాటిని గోప్యంగా ఉంచాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపారు. కేవలం తెలుసుకోవాలన్న ఉత్సుకత కోసం, విస్తృత ప్రజా ప్రయోజనం లేనప్పుడు ఆర్టీఐ చట్టం కింద ఆ సమాచారాన్ని బహిర్గతం చేయలేమని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ 1978లో బీఏ డిగ్రీ పొందినట్లు తమ వద్ద రికార్డులు ఉన్నాయని, వాటిని కోర్టుకు చూపడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కూడా పేర్కొన్నారు. మరోవైపు, ఆర్టీఐ దరఖాస్తుదారు తరఫు న్యాయవాది... ప్రధాని విద్యా వివరాలు తెలుసుకోవడంలో విస్తృత ప్రజా ప్రయోజనం ఉందని వాదించారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన హైకోర్టు, ఢిల్లీ యూనివర్సిటీ వాదనకే మొగ్గుచూపి సీఐసీ ఆదేశాలను రద్దు చేసింది. తాజా తీర్పుతో ఈ వివాదానికి తెరపడినట్లయింది.

# రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

నిబంధనలు, కోటా పరిమితులకు లోబడి అక్కడి కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి. ఇప్పటివరకు ఎక్కువగా నిర్మాణ, టెక్స్‌టైల్ రంగాల్లోనే మనవాళ్లు పనిచేస్తున్నారు. అయితే, ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక విభాగాల్లోనూ వారి అవసరం పెరుగుతోంది" అని ఆయన వివరించారు. భారతీయులు అధిక సంఖ్యలో రష్యాకు వస్తుండటంతో రాయబార కార్యాలయంపై పనిభారం కూడా పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం వచ్చి వెళ్లే వారికి పాస్‌పోర్ట్‌ల పునరుద్ధరణ, పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్‌లు పోగొట్టుకున్నప్పుడు అందించే సేవలు వంటి కాన్సులర్ సేవలు ఎక్కువగా అవసరమవుతున్నాయని తెలిపారు. అమెరికా, కెనడా, యూకే వంటి పాశ్చాత్య దేశాలు వలసల విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్న తరుణంలో, రష్యా భారతీయులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్-రష్యా మధ్య ఎప్పటినుంచో బలమైన స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రష్యాలో భారతీయులకు ఉపాధి అవకాశాలు పెరగడం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ్

మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# 'రాముడు లేడు, రామాయణం లేదు' అంటూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది కాంగ్రెస్ పార్టీనే: బండి సంజయ్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీకి శ్రీరాముడి పట్ల ఏమాత్రం గౌరవం లేదని, ఆ పార్టీ మొదటి నుంచి రాముడిని అవమానిస్తూనే వస్తోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. రాముడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. గతంలో రామ సేతు వివాదంలో 'రాముడు లేడు, రామాయణం లేదు' అంటూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. దశాబ్దాల పాటు అయోధ్యలోని రామ మందిరం తలుపులు తెరుచుకోకుండా అడ్డుపడిందని ఆరోపించారు. అంతేకాకుండా, రాహుల్ గాంధీ గతంలో 'రామ మందిర ఉద్యమం విఫలమైంది' అని వ్యాఖ్యానించారని, ఇటీవల జరిగిన ప్రాణ ప్రతిష్ఠ వేడుకను సైతం కాంగ్రెస్ బహిష్కరించిందని మండిపడ్డారు. హిందువులను 'హింసాత్మకులు'గా అభివర్ణించింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఆయన అన్నారు.

రాముడి పేరును స్మరిస్తున్న బీజేపీని ఎగతాళి చేయడం వారి వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "కాంగ్రెస్‌కు రాముడిని అవమానించడం ఒక అలవాటుగా మారింది. కానీ మాకు రాముడు అంటే ప్రాణం, విశ్వాసం. శ్రీరాముడు మాకు రాజకీయ అంశం కాదు, ఈ దేశపు గుండె చప్పుడు" అని బండి సంజయ్ స్పష్టం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి చారిత్రక ఘట్టాల్లో కాంగ్రెస్ వ్యవహరించిన తీరును ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఆయన తెలిపారు. తాము రాముడి భక్తిని ఎన్నటికీ రాజకీయాలకు వాడుకోమని చెప్పారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం హైదరాబాద్, హన్మకొండ, జగిత్యాల, జనగాం, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం... భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వరంగల్ తదితర జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం... ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## యూరియా కోసం బారులు తిరిన రైతులు

## ఫర్టిలైజర్ షాపుల ముందు క్యూలైన్‌లో చెప్పులు.





సత్యమేవ జయతే/హత్నూర: ప్రభుత్వాలు మారిన రైతులకు యురియా కష్టాలు తప్పడం లేదు.రోజులు తరబడి యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. పనులన్నీ వదులుకొని కుటుంబ సమేతంగా ఫర్టిలైజర్ షాపుల ముందు గంటల తరబడి చెప్పులు, పట్టా పాసు పుస్తకాలతో క్యూ లైన్‌లో నిలుచున్నా యూరియా దొరకకపోవడం కష్టంగా మారింది. ప్రస్తుతం వరి నాట్లు పూర్తయ్యాయి. పత్తి పంటకు యూరియా వేసే సమయం వచ్చింది. దీంతో యూరియా అత్యవసరమైంది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, దౌల్తాబాద్ లోని ఫర్టిలైజర్ షాపూల వద్ద రైతులు యూరియా కోసం సోమవారం ఉదయం నుండే కడుపు మాడ్చుకొని వచ్చి పరుగులు పెడుతూ బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. చుట్టుపక్కల గ్రామస్తులు ఒకేసారి అధిక సంఖ్యలో రావడంతో రోడ్డు మార్గం రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి కల్పించుకొని రోడ్డుపై ఉన్న వాహనాలను తొలగించారు. ఒకరిపై ఒకరు పడకుండా యూరియాను తీసుకోవాలని రైతులకు సూచించారు.ప్రభుత్వాలు మారిన రైతులకు యూరియా కొరత తప్పడం లేదని ఆవేదన వెళ్లగక్కారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి రైతులు చేశారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

## కోపరేటివ్ బ్యాంక్ ముందు యూరియా

## కోసం బారులు తీరిన రైతులు





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ ప్రభుత్వాలు మారిన రైతుల కష్టాలు అప్పడం లేదు రోజుల తరబడి యూరియా కోసం రైతులు పరుగులు పెడుతున్నారు పగలనక రాత్రి అనక ఉదయం ఏడు గంటలకు వచ్చి లైన్లో నిలబడిన వారికి యూరియా దొరకడం లేదు పాసుబుక్కులు తీసుకొని కోపరేటివ్ బ్యాంక్ ముందు నిలబడిన వారికి యూరియా దొరకడం లేదు కడుపు మార్చుకొని నిలబడిన ఫలితం లేకుండా పోతుంది ప్రస్తుతం వరి నాట్లు పూర్తయ్యాయి పత్తి పంటకు యూరియా వేసే సమయం వచ్చింది దీంతో యూరియా అత్యవసరమైనది వికారాబాద్ జిల్లా వికారాబాద్ వ్యవసాయ సహకార సంఘం యూరియా కోసం ఉదయం నుండే కడుపు మార్చుకొని వచ్చి పరుగు పరుగున వచ్చే లైన్ లో నిలబడిన యూరియా దొరకడం లేదు రైతుల కష్టాలను చూసి ప్రభుత్వం వెంటనే యూరియా కొరత లేకుండా తీర్చాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు యూరియా కొత్త లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు

## శ్రీశైలం జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో.. తొమ్మిది గేట్ల ఎత్తడంతో సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

సత్యమేవ జయతే - శ్రీశైలం శ్రీశైలం : ఎగువ నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. సుంకేశుల, జూరాల నుంచి ఇన్‌ఫ్లో వస్తున్నది. ప్రస్తుతం జలాశయానికి 3,80,415 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. అదే సమయంలో జలాశయం నుంచి తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తడంతో నీరు నాగార్జున సాగర్‌కు వెళ్తున్నది. జూరాల స్పిల్ వే నుంచి 2,67,527 క్యూసెక్కులు.. సుంకేశుల నుంచి 9,039 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే ద్వారా 2,39,868 క్యూసెక్కులు.. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 62,162 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుందని అధికారులు తెలిపారు.

ప్రస్తుతం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.90 అడుగుల మేర నీరుందని అధికారులు పేర్కొన్నారు. పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 269.750 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 215.800 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం కుడి ఎడమ గట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. కుడి గట్టులో 26,847 క్యూసెక్కులు.. ఎడమ గట్టులో 35,315 క్యూసెక్కుల వరద సాగర్ వైపు వెళ్తోందని వివరించారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఐ చట్టం అమలులో ఉందా ??- విక్రమ్ బత్తుల

**సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి :** ఆర్టిఐఆర్టిఐ సంబద్ధ అంశాలు1.1 సమాచార హక్కు -2005 యొక్క హక్కుల లక్షణాలు 15-06-2005 న పార్లమెంట్ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది.

సెక్షన్ 4, సబ్ సెక్షన్ (1) మరియు (2) సెక్షన్ 5, సెక్షన్ 12,13,15,16,24,27 మరియు 28 యొక్క సబ్ సెక్షన్ (1) ఒకేసారి అమల్లోకి రావాల్సి ఉంటుంది మరియు మిగిలిన నిబంధనలు దాని అమలులో 120 వ రోజు అమలులోకి వస్తాయి.

ప్రతి ప్రజా అధికారం యొక్క పారదర్శకత మరియు జవాబుదారీతనంను ప్రోత్సహించడానికి.

ప్రభుత్వం యొక్క సమర్థవంతమైన పనితీరును పెంచేందుకు

పరిమిత ఆర్థిక వనరుల యొక్క ఉత్తమ వినియోగం

సున్నితమైన సమాచారాన్ని పరిరక్షించడం మరియు గోప్యత

**1.2 కాన్సెప్ట్**

పౌరులకు సమాచారం యొక్క హక్కు యొక్క ఆచరణాత్మక పాలనను ఏర్పాటు చేయడానికి.

ప్రజా అధికారుల నియంత్రణలో ఉన్న సమాచారానికి ప్రాప్యతను పొందడానికి.

ప్రతి ప్రభుత్వ అధికారం యొక్క పనిలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ప్రోత్సహించడానికి

**1.3 సమాచారం అంటే**

రికార్డులు, పత్రాలు, జ్ఞాపికలు, ఇ-మెయిల్లు, అభిప్రాయాలు, సలహాలు, ప్రెస్ విడుదలలు, సర్క్యులర్లు, ఆదేశాలు,

లాగ్ బుక్స్, కాంట్రాక్ట్స్, రిపోర్ట్స్, పేపర్లు, నమూనాలు, మోడల్స్, డేటా, మెటీరియల్ మొదలైనవి.

ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపంలో అయినా, ఏదైనా ప్రైవేట్ సంస్థకు సంబంధించి ఏదైనా ప్రభుత్వ అధికారం ద్వారా ప్రాప్తి చేయగల సమాచారం

చట్టం అమలులో ఉన్న సమయం.

1.4 రికార్డ్ మీన్స్

ఏ డాక్యుమెంట్, మాన్యుస్క్రిప్ట్ ఫైల్

పత్రం యొక్క ఏదైనా సూక్ష్మచిత్రం మరియు ప్రతిరూపం నకలు.

అలాంటి మైక్రో ఫిల్మ్ లో చిత్రీకరించిన ఇమేజ్ లేదా చిత్రాల పునరుత్పత్తి

ఒక కంప్యూటర్ లేదా ఏదైనా ఇతర పరికరాన్ని ఉత్పత్తి చేసే ఇతర వస్తువు

**1.5 పబ్లిక్ అథారిటీ ఎవరు?**

ఏ అధికారం లేదా శరీరం లేదా సంస్థ స్వీయ-ప్రభుత్వం ఏర్పాటు లేదా ఏర్పాటు చేయబడింది

రాజ్యాంగం ద్వారా లేదా కింద.

పార్లమెంటు చేసిన ఏదైనా ఇతర చట్టం ద్వారా

రాష్ట్ర శాసనసభ చేసిన ఇతర చట్టాల ద్వారా.

నోటిఫికేషన్ జారీచేసిన లేదా ప్రభుత్వం చేత చేయబడిన ఉత్తర్వు ద్వారా మరియు ఏ బాడీ యాజమాన్యం, నియంత్రిత లేదా గణనీయంగా ఆర్థిక సహాయం చేయబడినది

ప్రభుత్వేతర సంస్థ ప్రభుత్వం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిధులు సమకూర్చింది

**1.6 సమాచార హక్కు ఏమిటి**

ఏ ప్రజా అధికారం యొక్క నియంత్రణలో లేదా కింద జరుగుతుంది ఈ చట్టం కింద అందుబాటులో సమాచారం హక్కు మరియు కలిగి హక్కు

**రచనలు, పత్రాలు, రికార్డులు తనిఖీ**

గమనికలు, సంగ్రహాలు లేదా పత్రాలు లేదా రికార్డుల సర్టిఫికేట్ కాపీలు తీసుకోవడంవిషయం యొక్క సర్టిఫికేట్ నమూనాలను




తీసుకోవడండిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో క్యాసెట్లను లేదా ఏవైనా వాటిలో సమాచారాన్ని పొందడంఇతర ఎలక్ట్రానిక్ మోడ్ లేదా అటువంటి సమాచారం కంప్యూటర్లో లేదా ఏవైనా నిల్వ చేయబడిన ప్రింట్ ఔట్స్ ద్వారాఇతర పరికరం

1.7 అనుమతులకు అప్లికేషన్ ఫీజు ఇన్ఫర్మేషన్ పొందడం అభ్యర్థన సెక్షన్ 6 లోని ఉప విభాగం (1) కింద సమాచారాన్ని పొందాలనే ఒక అభ్యర్థన కూడి ఉంటుంది

నగదు రూపంలో లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా బ్యాంకర్లు చెల్లించవలసిన చెక్కు ద్వారా అప్లికేషన్ రుసుము ద్వారా

అకౌంట్స్ ఆఫీసర్ లేదా పబ్లిక్ అథారిటీ యొక్క ఇతర అధికారమిచ్చిన అధికారి, సరైన రశీదుకు వ్యతిరేకంగా,

**క్రింది రేట్లు వద్ద:**

విలేజ్ స్థాయిలో పబ్లిక్ అధికారులకు సంబంధించి %-% ఫీజు లేదు మండల స్థాయిలో ప్రభుత్వ అధికారుల విషయంలో %-% దరఖాస్తుకు 5 రూపాయలు

పైన పేర్కొన్న వాటి కంటే ఇతర ప్రభుత్వ అధికారుల విషయంలో %-% రూ .10 / %-% దరఖాస్తుకు

**1.8 సమాచారం అందించడానికి రుసుము వసూలు**

సబ్ సెక్షన్ (1) లేదా సబ్ సెక్షన్ క్రింద సమాచారం అందించడానికి (5) సెక్షన్ 7, నగదు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా బ్యాంకర్లు తనిఖీ ద్వారా చెల్లించవలసిన, చెల్లించవలసిన

అకౌంట్స్ ఆఫీసర్ లేదా పబ్లిక్ అథారిటీ యొక్క ఇతర అధికారమిచ్చిన అధికారి, సరైన వ్యతిరేకంగా

రసీదులు, క్రింది రేట్లు:

ప్రైస్డ్ మెటీరియల్: పబ్లికేషన్స్ ముద్రిత విషయం, టెక్స్ట్, పటాలు, ప్రణాళికలు, ఫ్లాపీలు, సిడి లు,

నమూనాలు, నమూనాలు లేదా ఏదైనా ఇతర రూపంలో పదార్థం, ఇవి ధర, అమ్మకం ధరదానిధర విషయంలో కాకుండాప్రింట్ లేదా టెక్స్ట్ రూపంలో మెటీరియల్ (ఎ4 లేదా ఎ3 సైజు కాగితం లో) రూపా.2 / %-% ప్రతి పేజీకికాపీనిఎ4 లేదా ఎ3 సైజు కాగితం కంటే పెద్దగా ముద్రిత లేదా టెక్స్ట్ రూపంలో ఉన్న పదార్థం %-% అసలు ధరదానిపటాలు మరియు ప్రణాళికలు %-% అసలు వ్యయంఎలెక్ట్రానిక్ ఫార్మాట్ లో సమాచారం, ఫ్లాపీ, సిడి లేదా డివిడి:1.44 యంబి యొక్క ఫ్లాపీ కోసం రూపాయలు యాభై.

700 యంబి యొక్క సిడి కోసం వంద రూపాల రూపాయలు

సిడి కోసం రెండు వందల రూపాయలు

నమూనాలు మరియు మోడల్స్ %-% అసలు ధర దాని

రికార్డుల తనిఖీ %-% మొదటి గంటకు రుసుము లేదుబీ ఒక్కోదానికి రూతర్వాత పదిహేను నిమిషాలు (లేదా భిన్నం)

రికార్డుల తనిఖీ %-% మొదటి గంటకు రుసుము లేదుబీ ఒక్కోదానికి రూతర్వాత పదిహేను నిమిషాలు (లేదా భిన్నం)

పోస్ట్ ద్వారా పంపబడే మెటీరియల్ %-% ఛార్జ్ను చెల్లించే అదనపు చెల్లింపులతో సహా వాస్తవ పోస్టల్ ఛార్జీలు

ఈ నియమాలు



1.9 సంబంధిత లింకులు

ఆర్టీఐ, తెలంగాణ

ఆర్టిఐ, ప్రభుత్వం. భారతదేశం యొక్క

1.10 ఆర్టిఐ కేసులు

**ఆర్టిఐ కేసులు %-% తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఐ చట్టం అమలులో ఉందా ??**

సంగారెడ్డి డిస్ట్రిక్ట్ లో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఇవ్వాల్సినటువంటి ఉచిత విద్య ఎన్ని ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు ఆయా విద్యార్థుల వివరాలు ఇవ్వాలని మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లకు ఆర్టిఏ లో ఇవ్వడం జరిగింది. అలాగే డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కి ఆర్టిఏ ద్వారా అడగడం జరిగింది కానీ ఇప్పటివరకు ఏ అధికారి కూడా సమాచారం ఇప్పటివరకు ఇవ్వలేదు అయితే ఈ సమాచారాన్ని 2024లో అడగడం జరిగింది. 2025 సంవత్సరం ప్రారంభమై ఇప్పటికి మూడు నెలలు గడిచి నాలుగవ నెల ప్రారంభంలో ఉన్నప్పటికీ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కానీ లేదా డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కానీ స్పందించలేదు ఉన్నతాధికారులు స్పందించకపోతే మరి చట్టాలని దుర్వినియోగం చేస్తున్నట్టే కదా మరి చట్టాలని దుర్వినియోగం చేస్తున్న ఉన్నతాధికారులపై చర్యలు శూన్యంగానే ఉన్నాయి చట్టాలు అమలు చేయనప్పుడు చట్టాల రూపకల్పన ఎందుకు చేయాలి చట్టాలు రూపకల్పన చేసినప్పుడు అవి అమలులో పెట్టకపోతే అట్టి అధికారులని పదవుల్లో నుంచి తొలగించాలి కదా అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేట్ స్కూళ్లలో ఒక నోటీస్ బోర్డును ఏర్పాటుచేసి ఆ నోటీసు బోర్డుపై అక్కడ ఉన్నటువంటి టీచర్ల ఎడ్యుకేషన్ నోటీస్ బోర్డులో ఉంచాలని గతంలో సంగారెడ్డి డి ఈ ఓ గారికి ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు ఏ ప్రైవేట్ స్కూల్లో నోటీసు బోర్డు పెట్టలేదు కదా దాని ఊసు కూడా లేదు అలాగే డీఈఓ గారు ఇలా నోటీస్ బోర్డ్ పెట్టించాలి దానిలో అక్కడ ఉన్నటువంటి టీచర్ల సర్టిఫికెట్లని ఉంచాలి అని చెప్పి డిఇఓ గారికి చెప్పినప్పుడు డిఇఓ గారు ఇలాంటి ఆర్టిఏ లో చాలానే చూసాము వీటివల్ల ఏమవుతది వీటిని ఎవరు పట్టించుకుంటారు అనే విధంగా మాట్లాడారు అలాగే మేము అడిగిన సమాచారాన్ని ఇప్పటివరకు ఇవ్వకపోగా ఏ చర్యలు కూడా ప్రైవేట్ స్కూల్ ల పైన తీసుకోలేదు కాబట్టి ఆర్టిఏ చట్టాలను అమలు పరచకపోతే అమలుపరచని ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం.

# యురియా కోసం చిన్నరైతులు క్యూ లైన్ లో నిలబడితే పెద్ద పెద్ద భూస్వాములకు గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేయడమేంటి

### ఎమ్మార్పిస్ మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ

సత్యమేవ జయతే/హత్నూర: ప్రాథమిక వ్యవసయ యసహకర సంఘం హత్నూరలో యూరియ కొరతతో సన్న చిన్నాకరు రైతులు నా నా అవస్థలు పడుతున్నారని ఎం ఆర్ పి యస్ మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ ఆవేదన వ్యక్తంచేశారు సంగారెడ్డి జిల్లా హత్నూర సొసైటీ కోఆఫ్రేటి ముందు ప్రతిరోజు ఆధార్ కార్డు పట్టుకొని పడిగాపులు కాస్తున్నా రైతులకు ఒక్కబస్తా యూరియా కూడ దొరకడంలేదని అన్నారు కాని పెద్ద పెద్ద భూస్వాములకు మాత్రం గుట్టుచటున సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. ఒక్కబస్తా యూరియ ధర 266 కాగా సొసైటీ కోఆఫ్రేటి వారు 20 రూపాయలు అదనంగా తీసుకొని రైతులవద్ద 286 రూపాయాలకు ఒక్కయురియ బస్థ ఇస్తూన్నరు దీనికి సరియగు రసీద్ ఇవ్వకూడా రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇట్టి విషయాన్ని యం అర్ పి యస్ ఆధ్వర్యంలో పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యం యస్ పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ, బి యస్ పి మెదక్ జిల్లా ఇంచార్జీ శతెల్లి శాంతి కుమార్, ఎమ్మార్పిఎస్ చిలిపిచెట్టి మండల ఇంచార్జీ ఆశనోళ్ల దుర్గదాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు చిలిపిచెట్టి ఎల్లయ్యా మాదిగ, సుందరయ్యా పాల్గొన్నారు.





## పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడలో ఒంటరిగా మిగిలారు.. కేటీఆర్‌తో బీఆర్ఎస్

సత్యమేవ జయతే - బాన్సువాడబాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింతగా బలోపేతం చేయడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేసేందుకు స్థానిక పార్టీ నేతలు గట్టిగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక నేతలు ఇవాళ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులపై చర్చించారు. బాన్సువాడ నియోజకవర్గం గులాబీ జెండాకు కోటని, ప్రజల తీర్పును, పార్టీ కార్యకర్తల శ్రమను వంచించి తన స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో ఒంటరిగా మిగిలారని పార్టీ నేతలు కేటీఆర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా గత 20 నెలలుగా పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమం బాన్సువాడలో విజయవంతంగా కొనసాగుతున్నదని, గ్రామగ్రామాన గులాబీ పార్టీతో నిలబడిన కార్యకర్తల వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. సంస్థాగతంగా పార్టీ బలంగా ఉందని, దీన్ని మరింతగా బలోపేతం చేసేందుకు తీసుకోవలసిన అంశాలపై కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గంలో మంచి విజయాలు సాధించేలా అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు బాన్సువాడ నుంచి వచ్చిన కామారెడ్డి జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జుబేర్, నాయిని పద్మ మరియు పలువురు పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

మంగళవారం 26 ఆగస్టు 2025

## రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి..

## ఆలస్యం అయితే రైతుల పక్షాన ఆందోళనలు చేపడుతాం..

## బంట్వారంబిఆర్ఎస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్...



సత్య మేవ జయతే వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా బంట్వారం మండల రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికార యంత్రాంగం రైతుల బాధను గుర్తించి వెంటనే యూరియా అదుబాటులోకి తేవాలని, బిఆర్ఎస్ పార్టీ బంట్వారం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు, వర్షాకాలం ప్రారంభంలోనే మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో పెట్టడంలో బంట్వారం ప్రాథమిక వ్యవసాయ సంఘం అధికార యంత్రాంగం విఫలమైందని దాని ఫలితంగానే ఈరోజు మండల రైతులు యూరియా కోసం ఎదురుచూస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాలు పడి పంటలు పాడవుతున్న పరిస్థితులు రైతంగాన్ని భయందోళనకు గురిచెందుతున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో యూరియా కొరత ఏర్పడకుండా ఫిబ్రవరి మాసంలోనే యూరియా డంపింగ్ యార్డులలో నిల్వ ఉంచి రైతులకు సకాలంలో యూరియా అందించడం జరిగేదని గుర్తు చేశారు, మండలంలో సాగుభూమి ఎంత ఉంది ఎంత యూరియా అందుబాటులో పెట్టాలో ముందస్తు చర్యలు లేనందునే ఈరోజు రైతులు అవస్థలు పడుతున్నారని అధికార యంత్రాంగం ఇప్పటికైనా చాకచెక్యంగా వ్యవహరించి వెంటనే రైతులకు సరిపడా యూరియాను బంట్వారం మండలం కేంద్రంలో అందుబాటులో ఉంచాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

## భార్యను కులదురంకర హత్యా చేసిన మహేందర్ రెడ్డి అతడిని సహకరించిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి..

### ఐద్వా మహిళా సంఘం కెవిపిఎస్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి డిమాండ్...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతి నిది.... సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వాతి కుటుంబం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘల నాయకులు మాట్లాడుతూలి....18నెలల క్రితం ఒకే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి, సాత్విక యాదవ కులానికి చెందినవారు కులాంతర వివాహాము చేసుకొన 18నెలలుగా హైదరాబాద్ లో నివాసం ఉంటూ ఇద్దరు ప్రవేటు జాబ్ లు చేసుకుంటున్నారు. ఈమధ్యలో భార్య స్వాతి గర్భవతి కావడంతో మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తెలిపారు. భార్య గర్భవతినీ తీపించాలని సత్వికను అనేక రకాల ఇబ్బందులు పెట్టీనారు. భార్య సాత్విక వినకపోవడంతో ఇతర కులం అమ్మాయికి పుట్టిన పిల్లలు మనకు వద్దని మహేందర్ రెడ్డి కుటుంబసభ్యులు ప్లాన్ చేసి, పథకం ప్రకారం భార్యను హత్య చేసి ముక్కలు, ముకాలు చేసి ముసి నదిలో వేశారని అన్నారు.. ఈ ఘటనకు పాల్పడిన మహేందర్ రెడ్డినీ అతని సహరించిన వ్యక్తుల పైన మరియు కుటుంబ సభ్యులపై కుల దూరంకర హత్య పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, అన్నారు. ప్రభుత్వం వెంటనే స్వాతి అమ్మ నానా తమ్ముడు చెల్లెలికి పోలీస్ రక్షణ కల్పించాలి. ప్రభుత్వం కోటి రూపాయలు, 5ఎకరాల భూమి ఇవ్వాలని, రాష్ట్ర మహిళా కమిషన్ కామారెడ్డి గూడ గ్రామానికి వచ్చి బాధితులకు అండగా నిలవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.లేని ఎడల రాష్ట్ర ,జిల్లా వ్యాపితంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వ హెచ్చరించారు చేశారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. చంద్రప్ప,ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనసూయ, కేవీపీస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, నర్సింలు,రాజు,శ్రీనివాస్ అనంత,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## శాంతి కమిటీ సమావేశం

### హాజరైన వివిధ పార్టీ రాజకీయ యువజన సంఘాల నాయకులు




సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్ లో సోమవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిన్నారం సీఐ నయీముద్దీన్, హాజరై మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మరియు మిలాద్ ఉనబీ పండుగలు ఉన్నందున కుల మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. వినాయక మండపాల వద్ద సభ్యులు ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా వ్యవహరించి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నందున డిజె సౌండ్ కానీ విద్యుత్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. శాంతియుతంగా వాతంలో పండగ జరుపుకొని పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ రెడ్డి పోలీస్ శాఖ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..





### ప్రజావాణికి 130 ఫిర్యాదులు.

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## ముఖచిత్రం ద్వారా పెన్షన్

### 194 మంది బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు మొబైల్ ఫోన్స్ అందజేసిన వికారాబాద్ కలెక్టర్. ప్రతిక్ జైన్..

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా లో ఉండే పెన్షన్ దారులకు ముఖ చిత్రం ద్వారా పెన్షన్ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

సోమవారం సమీ కృతకార్యాలయాల సముదాయం లో సమావేశం హాలు నందు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు మొబైల్ ఫోన్ లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 194 మంది బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లను ఎంపిక చేయడం జరిగిందని, విరందరికి మొబైల్ ఫోన్ లు అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే ఆసరా పెన్షన్ లకు సంబందించి మొబైల్ ఫోన్ సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

మొబైల్ ఫోన్ తో పెన్షన్ దారుల యొక్క ముఖ చిత్రాన్ని ఫోటో ద్వారా పెన్షన్ అందించేందుకు సౌకర్యంగా ఉ ంటుందన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, అడిషనల్ డి ఆర్ డి ఓ సెర్ఫ్ నర్సిములు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు...





## మద్యం తయారీలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలి...

### ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలు ఉండాలి.

### డిస్టిలరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు..

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి. :వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కంకల్ గ్రామంలో బృందావనం స్పిరిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిస్టిలరీస్ ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారము తనిఖీ చేశారు. హెూల్డింగ్ ట్యాంక్స్, బ్లెండింగ్ యూనిట్, బాటిల్ ఫిల్లింగ్, సీసీ కెమెరాలు లు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం ను క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం తయారీ, ఉత్పత్తి, సరఫరా, లేబ్లింగ్, మద్యం తయారీకి చెందిన ముడి సరుకు, ఇతర సాంకేతికపరమైన తదితర అంశాలపై పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మద్యం తయారీ, విక్రయాల్లో ప్రభుత్వ నియమావళిని కచ్చితంగా పాటించాలని, పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కంపెనీ యాజమాన్యానికి ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా మద్యం తయ్యారీ చేస్తున్నరా లేదా అనే విషయాలు ఆరా తీసేందుకే కంపెనీలో ఆకస్మిక తనిఖీలు చేశామని రికార్డులు కూడా పరిశీలించామని అన్నారు.

డిస్టిలరీలు, బేవరేజ్ లో లిక్కర్ తయారీకి ముడి సరుకు దగ్గర నుంచి బాటిల్ బయట వచ్చే వరకు ఆబ్కారీ శాఖ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉంది? మద్యాన్ని భర్తీ చేసే క్రమంలో లేబ్లింగ్ ఎలా చేస్తున్నారు? ముడి సరుకు, ఉత్పత్తి అవుతున్న మద్యం, అక్కడ నుంచి డిపోలకు సరఫరా అవుతున్న లిక్కర్ రికార్డులను పరిశీలించినట్లు వెల్లడించారు .

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, అసిస్టెంట్ కమీషనర్ డి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..





## విద్యాశాఖ మంత్రికి విశ్వ విద్యాలయం లోపలికి పోవాలంటే ఇంత భయమెందుకు?: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించనున్నారు. క్యాంపస్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు %-% ప్రభుత్వ ప్రణాళిక అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచే క్యాంపస్ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. సీఎం పర్యటనను అడ్డుకుంటామని పలు విద్యార్థి సంఘాలు ప్రకటించడంతోపాటు నిరుద్యోగులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. యూనివర్సిటీ మొత్తం ఇనుప కంచెలు



ఏర్పాటు చేశారు. అడుగడుగునా కంచెలు బిగించి, పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రికి విశ్వ విద్యాలయం లోపలికి పోవాలంటే ఇంత భయమెందుకు? అని మండిపడ్డారు. ఈ కనీవినీ బందోబస్తు ఎందుకని, విద్యార్థులేమైనా ఉగ్రవాదులా అని నిలదీశారు.

సత్యమేవ జయతే



## ఆశా వర్కర్ల సమస్యలు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా ధర్నా అనంతరం కలెక్టర్ డీఎంహెచ్ఓ గారికి వినతి పత్రాలు ఇవ్వడం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పి రామకృష్ణ ఆర్ మైపాల్...








సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతి నిది... వికారాబాద్ జిల్లా కార్యాలయం లో ఆశ వర్క్ లు సమస్య లపై ధర్నా చేశారుఆశా వర్కర్లు పనిచేయటం లేదనే వ్యతిరేకమైన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి.కేంద్రం పెంచిన పారితోషికాలు యధావిధిగా రాష్ట్రంలో అమలు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించాలి.50 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, ప్రమోషన్స్, మట్టి ఖర్చులు తదితర హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు ఇవ్వడం జరిగింది. ఆశాలకు పారితోషికాలు తగ్గించాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. పారితోషికాలు తగ్గించకుండా మొత్తం చెల్లించాలి. ఆగస్టు నెల పారితోషికాలు ఈ నెల చివరి నాటికి అకౌంట్లో వేయాలి. పిఆర్సి ఆరు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలి. లేప్రసి,టిబి,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి. పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలి. స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ,ఏ ఎన్ సి తదితర టార్గెట్స్ రద్దు చేస్తూ, ఆదివారం, పండగ సెలవులు అమలు చేస్తామని జిల్లా అధికారులు నిర్దిష్టమైన హామీలు ఇవ్వాలి. ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలి ఆశాలపై వేధింపులు ఆపాలి ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అమృత జిల్లా కార్యదర్శి మంగమ్మా. ఉమాదేవి యాదమ్మ అరుణ సుజాత పద్మ లక్ష్మీ అపురూప అంజమ్మ మహేశ్వరి నీలాదేవి మున్నీ బాయ్ తదితరులు ఆశాలు పాల్గొనడం జరిగింది.

## టి జి ఎస్ ఆర్ టి సి విశ్రాంత ఉద్యోగుల సమావేశం కు హాజరైన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి








సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోనీ %దీూ=% ఫంక్షన్ హాల్ లో వికారాబాద్ జిల్లా %ు+ూ=ుజ% విశ్రాంత ఉద్యోగుల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వికారాబాద్ జిల్లా %=ుజ% రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు ఈ సందర్బంగా విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉ ంటామని వారిలి సమస్యలు తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ. గడ్డం. ప్రసాద్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,సంఘం సభ్యులు పాల్గొన్నారు

# అనంతగిరి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం...

### అనంతగిరి పర్యటక ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి :అనంతగిరి పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ మరియు సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. వికారాబాద్ జిల్లాకు మంత్రి చేరుకున్నందున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.

పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అనంతగిరి హరిత రిసార్ట్స్ మరియు అనంతగిరి వ్యూ టవర్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హరిత హోటల్ ను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద పరిగణిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు అప్పగించినట్లు తెలిపారు. ప్రైవేట్ రిసార్ట్స్ అందించే సౌకర్యాలకు ఏమాత్రం తగ్గకుండా హరిత హోటల్ ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే టూరిస్టులకు సౌకర్యం కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని , హ్యాండ్ ఓవర్ చేసి వచ్చే టూరిస్ట్ లకు మంచి ఆహారం, అత్యాదునిక సౌకర్యాలను కల్పించాలని ,యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా హరిత హోటల్ ను అప్పగించడం జరుగుతుందని ఆయన అన్నారు

ఈ అభివృద్ధి ద్వారా వికారాబాద్ మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం తో పాటు, ప్రభుత్వానికి ఆదాయము చేకూర్చే విధంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేసారు.

జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని, హరితహోటల్ ను అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పర్యాటక దృష్టిలో వికారాబాద్‌కి ఉన్న ప్రత్యేకతను ఉపయోగించుకొని, అనంతగిరి పర్వతాల అందాలు, హరిత రిసార్ట్స్ సౌకర్యాలు, వ్యూ టవర్ కు ఆకర్షితులవుతారని మంత్రి తెలిపారు.





ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,టూరిజం ఈ డి ఉపేందర్ రెడ్డి, డి ఇ హనుమంత్ రెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## గణేష్ నిమజ్జనం వేడుకలను సమయానుకూలంగా ఘనంగా నిర్వహించాలి : వికారాబాద్ హిందూ ఉత్సవ కమిటీ..

వికారాబాద్...సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ లో గణేష్ నిమజ్జనం వేడుకలను ఈ ఏడాదైనా సమయానుకూలంగా ఘనంగా నిర్వహించాలని వికారాబాద్ హిందు ఉత్సవ కమిటీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి అధ్యక్షతన వికారాబాద్ శ్రీరామ మందిరంలో ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికారాబాద్ పట్టణంలో వినాయక నిమజ్జనానికి పూర్వ వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం రెండు గంటల లోపే న్యూగంజ్ కు చేరుకోని శోభ యాత్రలో పాల్గొనాలని కోరారు. శోభయాత్రలో నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు అనేక గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. అలాంటి వారిని అలరించడానికి మీమీ వినాయకులను కనీసం మధ్యాహ్నం 3 గంటల లోపైన రోడ్లపైకి వచ్చేలా చూసుకోవాలని కోరారు. నిర్వాహకులు గణేష్ ఉత్సవ కమిటీ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తున్న మండపాల నిర్వాహకులు అందరూ ఈనెల 31న వికారాబాద్ శ్రీరామ మందిరంలో నిర్వహించే హిందూ ఉత్సవ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

ఈ సమావేశంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, హిందూ ఉత్సవ కమిటీ కన్వీనర్ కృష్ణ పంతులు, గౌరవ అధ్యక్షులు చిగుళ్లపల్లి రమేష్ కుమార్, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు ప్రశాంత్, ఉత్సవ కమిటీ సభ్యులు కేపీ రాజు, గిరిధర్ రెడ్డి, టి.రాజు, విద్యాసాగర్, శ్రీకాంత్, ఎల్కంటి సత్యనారాయణ, సాయి కృష్ణ, పోకల సతీష్, మల్లికార్జున గౌడ్, హుండేకారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..



## కుల ఆహాంకార హత్య రెడ్డి యాదవ్... మహేందర్ రెడ్డి ఒకటి కాదు 3 హత్యలు చేశాడు.... మహేందర్ రెడ్డి ఉరి శిక్ష వేయాలి.... కుటుంబ సభ్యులు..






.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...
స్వాతి స్వగ్రామం వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడ గ్రామంలోవారి అమ్మ బంధువుల గ్రామస్థుల స్పందనా.... మహేందర్ రెడ్డి, స్వాతి పక్కపక్కనే ఇల్లు ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు.పెళ్లైన 2 నెలల నుంచే అత్త, ఆడపడుచు చంద్రకళ వేధింపులు. మహేందర్ రెడ్డి ఇష్టపూర్వకంగా పెళ్లి చేసుకున్న స్వాతి కుర్వ,యాదవ్.... అబ్బాయి వాళ్ళ అమ్మ అక్కకు ఇష్టం లేదు.పెళ్లైన 2 నెలలకే స్వాతి ప్రెగ్నెన్సీకి వచ్చింది.వారసుడు అసలైన రెడ్డి కాదు అంటు అత్త,ఆడపడుచు వేదింపులు,బలవంతంగా అబార్షన్ చేయించారు.అనంతరం ఎప్పుడు కొట్టడం హింసించడం. ఓసారి వికారాబాద్ మహిళా పోలీసు స్టేషన్లో స్వాతి అత్త ఆడపడుచు భర్త పై పిర్యాదు చేసింది.కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు.తర్వాత అదే కొట్టడం హిస్మచేయటం మాములు అయ్యింది.చివరగా పక్క ప్లాన్ మహేందర్ రెడ్డి అమ్మ, అక్క ముగ్గురు కలిసి క్రూరంగా చంపి శవం ఆనవాళ్ళు కనిపించకుండా చేయాలి. కాని దేవుడు నేరస్తున్ని పట్టించాడు.పాపం పండింది.5 నెల్ల గర్భవతి అయిన స్వాతిని కడుపులో ఉన్న బేబీని,అంతకు ఇంకో బేబీని 3 మర్డర్లు మహేందర్ రెడ్డి చేశాడు.

మహేందర్ రెడ్డి తమ్ముడు మల్ రెడ్డి ఇంతకు ముందు వడ్డెర అమ్మాయిని ప్రేమ పేరుతో వాడుకుని రేప్ చేసి దొరికిపోయాడు.గ్రామంలో పెద్ద మనుషుల మధ్య ఒప్పందం చేసి 70 వేలకు వడ్డెర అమ్మాయిని క%శీ%ప్రమైజ్ చేశారు.ఇప్పుడు స్వాతిని ముక్కలుగా నరకడం ఘోరం. వాడికి ప్రభుత్వం వెంటనే ఉరి శిక్ష వేయాలని స్వాతి యాదవ్ అమ్మ, నాన్న బంధువుల డిమాండ్.చేశారు...

## వికారాబాద్ పట్టణంలో ఉన్న అన్ని వినాయక మండపాల దగ్గర డస్ట్ మరియు పారిశుధ్యం ఏర్పాటు చేయాలి

### వికారాబాద్ పట్టణ %దీ=ూ% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డి

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్వికారాబాద్ మున్సిపల్ పట్టణంలో వార్డులో ఉన్నటువంటి అన్ని వినాయక మండపాల దగ్గర వర్షాల కారణంగా గుంతలు, మరియు బురదమయంగా మారి వినాయకుడిని దర్శించుకోవడానికి మండపాల దగ్గరికి వచ్చే భక్తులకు ఇబ్బందిగా ఉంటాది కావున మున్సిపల్ పరిధిలోని అన్ని మండపాల దగ్గర పారిశుద్ధ్య పాటించగలరని మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం అందజేసిన వికారాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డి గారు.



ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, పట్టణ నాయకులు గిరీష్ కొటారి, కిషోర్,బుజ్జి , సత్యనారాయణ, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం %-% పర్యావరణాన్ని కాపాడదాం..!

**శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకుందాం.**

**మత సామరస్యం కోసం ఒకరి ఆచారాలను మరొకరు గౌరవిద్దాం.**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు,**



సత్యమేవ జయతే మెదక్ జిల్లా..
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మరియు ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంలో మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు, పలు సూచనలు చేశారు. ఈ పండుగలు శాంతియుతంగా, మత సామరస్యంతో జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మత పెద్దలు, కమ్యూనిటీ లీడర్లతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి, పరస్పర గౌరవ భావనతో పండగలను జరుపుకోవాలని సూచించామని ఎస్పీ వివరించారు.
ఈసందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లేదా రసాయనాలతో తయారైన విగ్రహాలను ఉపయోగించరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచిన వారు తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఇందుకోసం https://policeportal.tspolice.gov.in/index.htm%లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో సమాచారం అందించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మండప నిర్మాణం రోడ్లపై, కాలిబాటలపై చేయరాదని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని మండప నిర్వాహకులకు సూచించారు.

ప్రతి మండపంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లౌడ్ స్పీకర్లు, డిజేలకు అనుమతి లేదని ఎస్పీ గారు తెలిపారు. మైకులు, స్పీకర్లు తక్కువ శబ్దంతో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాల వద్ద లౌడ్ స్పీకర్లు వాడరాదని స్పష్టం చేశారు.
నిమజ్జనం రోజున చెరువుల వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండపాల వద్ద వాలంటీర్లు రాత్రిపూట ఉండేలా చూడాలని సూచించారు. టపాకాయలు కాల్చొద్దని, భద్రతా దృష్ట్యా అగ్ని నిరోధక ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని మండప నిర్వాహకులను ఆదేశించారు.

పాతనేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేయాలని, సమస్యలు సృష్టించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. అదేవిధంగా, యువత సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మరాదని, ఫార్వార్డ్ మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి మండప నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పండగలను జరపాలని, అనుమతి లేకుండా లక్కీ లాటరీలు, బలవంతపు చందాలు వసూలు చేయరాదని ఆయన చెప్పారు. మండపల వద్ద మత్తు పదార్థాలు సేవించడం, జూదం, అసాంఘిక కార్యక్రమాలు నిషేధమని హెచ్చరించారు.
మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్‌రావు బెయిల్ పిటిషన్‌పై మరోసారి విచారణ





సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూత్ర, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు చెప్పారు.
అయితే ఎన్నిసార్లు పిలిచినా తన క్లయింట్ దర్యాప్తునకు హాజరైనట్లు ప్రభాకరరావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు కోర్టుకు వెల్లడించారు. ఇదిలావుంటే ప్రభాకర్‌రావు ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని ప్రభుత్వ తరపు న్యాయవాది లూత్ర చెప్పారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని తెలిపారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్ని చెప్తానని విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు.
మరోవైపు ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్టాప్ కూడా అదే స్థితిలో ఉందని, అందులో ఎలాంటి డేటా లేకుండా చేశారని చెప్పారు. వాదనలు విన్న జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కేసు విచారణను నాలుగు వారాలపాటు వాయిదా వేసింది. ప్రభుత్వం మారిన తర్వాత ఇవన్నీ బయటకు వచ్చాయి కదా అని జస్టిస్ నాగరత్న అన్నారు. ప్రభాకరరావు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని మరోసారి ఆదేశించారు. దర్యాప్తు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మరో నాలుగు వారాల సమయం ఇచ్చారు.

# రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడు.. కేటీఆర్ సెటైర్లు




సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా, తెలంగాణకు ద్రోహం చేయడంలో మాత్రం కలిసి పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీల మధ్య అంతర్గత ఒప్పందం ఉందని, దానివల్ల తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్మూరు బీజేపీ నాయకురాలు ఆలూరు విజయభారతి, పలువురు బీజేపీ నాయకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
"రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. గతంలో మా బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడానికి తాపత్రయ పడుతున్నారు. ఆ కత్తెర పట్టుకుని జాగ్రత్తగా తిరగండి," అంటూ కేటీఆర్ సెటైర్ వేశారు. ఈ రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన రేవంత్ రెడ్డి.. గతంలో కేసీఆర్ పునాది వేసిన భవనాలను ప్రారంభించి వచ్చారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న 'వికృతమైన' మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూసి రేవంత్‌ను బండ బూతులు తిడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేయకపోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. "గోదావరి నీళ్లను దిగువకు పంపి చంద్రబాబు కడుతున్న కనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నాడు. ఇది మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకే జరుగుతోంది" అని అన్నారు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి గోదావరి నీళ్లను కిందికి పంపించేందుకు కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "కాళేశ్వరం నీళ్లు ఆగకుండా, గోదావరి నీళ్లు కిందికి వెళ్లి చంద్రబాబు కడుతున్న బనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలనేది కేంద్రంలోని బీజేపీ, రేవంత్‌కు ఇచ్చిన ఆదేశం. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు," అని కేటీఆర్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సత్యమేవ జయతే – తాండూర్ తాండూర్ – కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. తాండూర్ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం మండల తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. అర్హులైన వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు పక్కా భవనాన్ని నిర్మించాలన్నారు. నర్సాపూర్ గ్రామపంచాయతీకి వెళ్లే దారిలో భీమన్న వాగు పై హై లేవల్ బ్రిడ్జి నిర్మించాలని, గత కొన్ని సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,రాష్ట్ర సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శులు పుట్ట కుమార్, మామిడి విగ్నేష్, సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్, చొక్కాల నాగభూషణ్, మాజీ వార్డు సభ్యులు దుర్గ చరణ్, మండల ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, కొండు రవి, మండల కార్యదర్శి గాదె రాజేశం, మండల కోశాధికారి రాచర్ల సురేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అద్వల సతీష్, అరికల శంకర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ధర్నా
## - ఉద్యోగ నియామకాల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి
## - స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

సత్యమేవ జయతే – బీబీనగర్‌బీబీనగర్ : నిమ్స్ ఇచ్చింది ఎయిమ్స్□ఏర్పాటు అయ్యింది బీఆర్ఎస్ పాలనలోనే అని ఆ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఎయిమ్స్ ఆస్పత్రిలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ బీబీనగర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎయిమ్స్□ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల ఆశోక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మాల్లాగారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఎయిమ్స్□ ఆస్పత్రి ఏర్పాటు చేసుకున్నామని, స్థానికులకు ఉద్యోగాలు రాకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్ట్ ఏజెన్సీలు అవినీతికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని, ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిమ్స్□ ఏర్పాటు కోసం భూములు త్యాగాలు చేసి, గాలి, నీటి కాలుష్యాన్ని భరిస్తున్న బీబీనగర్ వాసులకు ఉద్యోగ అవకాశాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టర్లు ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఎయిమ్స్□ ఆస్పత్రికి సంబంధించిన అధికారులు స్పందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఎయిమ్స్□ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అమృతం శివ కుమార్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, దేవరుప్పల పృథ్వీరాజ్, పంజాల మహేశ్ గౌడ్, దేవరకొండ శ్రీనివాస్, పేరబోయిన నరేశ్, వంగరి పరాకుశం, ఎండి మిట్టు, జానీ, పొట్ట శ్రీనివాస్, రాజు, గొరుకంటి శివ కుమార్, బింగి చంద్రశేఖర్, వేముల శ్రీకాంత్, రాంపల్లి కుమార్, కట్ట నరేశ్, రామ్ కుమార్ శర్మ, జాడ సంతోశ్ పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ధర్నా
## - ఉద్యోగ నియామకాల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి
## - స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

సత్యమేవ జయతే – బీబీనగర్‌బీబీనగర్ : నిమ్స్□ ఇచ్చింది ఎయిమ్స్□ ఏర్పాటు అయ్యింది బీఆర్ఎస్ పాలనలోనే అని ఆ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఎయిమ్స్□ ఆస్పత్రిలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ బీబీనగర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎయిమ్స్□ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల ఆశోక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మాల్లాగారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఎయిమ్స్□ ఆస్పత్రి ఏర్పాటు చేసుకున్నామని, స్థానికులకు ఉద్యోగాలు రాకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్ట్ ఏజెన్సీలు అవినీతికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని, ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిమ్స్□ ఏర్పాటు కోసం భూములు త్యాగాలు చేసి, గాలి, నీటి కాలుష్యాన్ని భరిస్తున్న బీబీనగర్ వాసులకు ఉద్యోగ అవకాశాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టర్లు ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఎయిమ్స్□ ఆస్పత్రికి సంబంధించిన అధికారులు స్పందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఎయిమ్స్□ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అమృతం శివ కుమార్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, దేవరుప్పల పృథ్వీరాజ్, పంజాల మహేశ్ గౌడ్, దేవరకొండ శ్రీనివాస్, పేరబోయిన నరేశ్, వంగరి పరాకుశం, ఎండి మిట్టు, జానీ, పొట్ట శ్రీనివాస్, రాజు, గొరుకంటి శివ కుమార్, బింగి చంద్రశేఖర్, వేముల శ్రీకాంత్, రాంపల్లి కుమార్, కట్ట నరేశ్, రామ్ కుమార్ శర్మ, జాడ సంతోశ్ పాల్గొన్నారు.

## ఓయూలో అప్రకటిత కర్ఫ్యూ విధిస్తారా.. సీఎం రేవంత్ రెడ్డిపై సబితా ఇంద్రారెడ్డి ధ్వజం

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లిన నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రివి అయి ఉండి విద్యా శాఖను కూడా చూస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్వేచ్ఛగా పోలేరా మీరు అని నిలదీశారు. యూనివర్సిటీలో అప్రకటిత కర్ఫ్యూ విధిస్తారా?విద్యార్థుల హక్కులను కాలరాస్తారా? అని మండిపడ్డారు.
ఇనుప కంచెలు,బ్యారికేడ్లు లేని ప్రజాపాలన అన్నారు.. మరి ఈ రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని వాటితో పాటు బెటాలియన్ల కొద్దీ పోలీసులతో ఎందుకు మోహరించారు అని ముఖ్యమంత్రిని సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో శంకుస్థాపనలు చేసి నిర్మించిన వాటిని ప్రారంభించడం అంటే.. కేసీఆర్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలు ఇచ్చినట్లే అని యావత్ తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు.. 22 నెలల్లో అందులో రెండు శాతం కూడా ఉద్యోగాలు ఇవ్వలేరని విమర్శించారు.
నిరుద్యోగ భృతి,విద్యార్థినిలకు స్కూటీ లు ఎక్కడ అని విద్యార్థులు, యువతీయువకులు అడుగుతారని యూనివర్సిటీని పోలీసు సిటీ గా మార్చారా సీఎం గారు అని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్మెంట్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ లు రాక విద్యార్థులు పడుతున్న బాధలు ఇనుప కంచెలు పెడితే తొలిగిపోతాయా అని నిలదీశారు. బయట ప్రపంచానికి తెలియకుండా పోతాయా సీఎం గారు అని ప్రశ్నించారు ఇది ప్రజా పాలన కాదు.. ఎమర్జెన్సీ పాలన అని వ్యాఖ్యానించారు. నిషేధాలతో, ఆంక్షలతో, అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో దాదాపు రూ.283 కోట్లతో విద్యార్థులకు హాస్టల్ వసతి కోసం భవనాలు నిర్మించామని, వాటిని మీరు ఇప్పుడు ప్రారంభించటానికి వెళ్తున్నారని అన్నారు.

## పాలన చేతకాకపోతే రాజీనామా చెయ్.. సీఎం రేవంత్ రెడ్డిపై కోవ లక్ష్మీ ఫైర్

సత్యమేవ జయతే – ఆసిఫాబాద్ ఆసిఫాబాద్ : రైతులకు యూరియా కొరత పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంపై ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ మండిపడ్డారు. ఆసిఫాబాద్ రైతన్నలకు యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని నిరసిస్తూ, రైతుల పక్షాన ఆసిఫాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే సీఎం రేవంత్ రెడ్డికి కండ్లకు కనపడటం లేదా, చెవులకు వినపడటం లేదా అని ప్రశ్నించారు. నీకు పరిపాలన చేతకాకపోతే సీఎం పదవికి రాజీనామా చెయ్ అని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.
బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రైతు కూడా యూరియా కోసం ఇబ్బంది పడలేదని కోవ లక్ష్మీ గుర్తుచేశారు. రైతులకు 24గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన చేస్తుందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను పీడిస్తూ గద్దెనెక్కి కూర్చున్న రేవంత్, మంత్రులు దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆనాటి రోజులు తెస్తా అని చెప్పి యూరియా కోసం లైన్లో చెప్పులు పెట్టే దుర్మార్గపు పాలన తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నల గోస మీకు కనిపిస్తలేదా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలు రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని, పంటలకు అత్యవసరమైన యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.
యూరియా కోసం రైతులు పడుతున్న బాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని కోవ లక్ష్మీ అన్నారు. ఒకవైపు వర్షాలు వస్తున్నాయి.. కానీ మరోవైపు పంటలకు ఎరువులు లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కేంద్రం యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా నిల్వలు లేవని చేతులెత్తేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ రెండు ఒకటే దొందు దొందే.. ఈ డబుల్ గేమ్ ఆపాలని సూచించారు. అధికారులు, మంత్రులు స్పందించి, ఎక్కడి నుంచైనా యూరియాను వెంటనే తెప్పించి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. రైతుల పక్షాన నిలిచి, రైతుల సమస్య పరిష్కారమయ్యే వరకు నా పోరాటం కొనసాగిస్తానని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు వార్నింగ్ ఇచ్చారు.

## ర్యాగింగ్‌కు పాల్పడ్డ ఐదుగురు మెడికోలు సస్పెన్షన్

సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కు పాల్పడిన హౌస్ సర్జన్లు ఐదుగురిపై ఆరు నెలలపాటు సస్పెన్షన్ వేటు పడింది. ఇప్పటికే ర్యాగింగ్ కు పాల్పడిన వైద్య విద్యార్థులపై బాధితులు రాహుల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజామాబాద్ వన్ టౌన్ లో పోలీస్ కేసు నమోదు అయింది.
ర్యాగింగ్ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో దిద్దుబాటు చర్యలో భాగంగా యాంటీ ర్యాగింగ్ కమిటీ భేటీ అయింది. అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఈ మేరకు సమావేశం జరిగింది. ఇందులో ర్యాగింగ్ కు పాల్పడిన ఐదుగురు మెడికోలను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు.
మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం నుంచి శాశ్వతంగా బయటకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల నివేదిక ఆధారంగా భవిష్యత్తులో తుది నిర్ణయాన్ని తీసుకుంటామని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ పేర్కొన్నారు.

## ఒక్కరికి ఒక బస్తా యూరియా.. పోలీస్ పహారాలో రైతులకు పంపిణీ

సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : యూరియా కోసం రైతులు నిత్యం నరకయాతన పడుతున్నారు. చేతికి వచ్చిన పంటలకు యూరియా వేయాల్సి ఉండగా.. అందుకు అనుగుణంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతన్న పరిస్థితి దయనీయంగా మారింది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలోకి లారీ లోడ్ యూరియా రావడంతో పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పోలీస్ పహారాలో ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున క్యూలైన్ ద్వారా నిల్చున్న రైతులకు టోకెన్లు ఇచ్చి యూరియాను అందించారు.
నేడు ఉదయం నుంచి షాపు వద్ద యూరియా కోసం వేచి ఉన్న ఫలితం లేకుండా పోయిందని గ్రామా రైతులు ఆవేదన చెందారు. తక్కువ యూరియా రావడంతో ఎక్కువ మంది రైతులు రాగా.. 400 యూరియా బస్తాలను వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో రైతులకు అందజేశారు. రైతులందరికీ యూరియాను సరఫరా చేస్తామని మండలంలోని చాలా గ్రామాల రైతులకు యూరియాను అందించామని.. యూరియా దొరకక రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మళ్లీ యూరియా వస్తుందని అధికారులు పేర్కొన్నారు.
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయం వద్ద యూరియా వస్తుందని.. ఆశతో రైతులు ఉదయం నుంచి పట్టా పాస్ బుక్కులు పట్టుకుని గంటల తరబడి పడిగాపులు కాసిన వ్యవసాయ అధికారులు మాత్రం సమయానికి రాకపోవడంతో రైతులు నిరుత్సాహానికి గురై చెత్త కింద పడుకున్నారు. సమయానికి వ్యవసాయ అధికారులు రాకుండా ఉండకపోవడంతో రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతువేదిక కార్యాలయాన్ని ముట్టడించారు. అయినా యూరియా రావడంలేదని తెలవడంతో రైతులు చేసేదేమీ లేక అక్కడినుంచి వెనుతిరిగి స్వగ్రామాలకు వెళ్లిపోయారు.

## ఎడిటోరియల్

# గవర్నర్లు విధి నిర్వహణలో గాడి తప్పితే...

గవర్నర్ల విధులుపై మళ్లీ సుప్రీం కోర్టులో విచారణ ప్రారంభమైంది. బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతికి, గవర్నర్లకు నిర్దిష్ట గడువును సుప్రీం కోర్టు విధించ వచ్చా? అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగంలోని 143 (1) అధికరణ కింద సర్వోన్నత న్యాయస్థానాన్ని అభిప్రాయం కోరడంపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం గురువారం కూడా తన విచారణ కొనసాగించింది. ఈ విచారణలో రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను ఎలాంటి కారణం లేకుండా కొన్నేళ్లపాటు గవర్నర్లు నిలిపివేస్తే ఏం చేయాలి? అన్న సమస్యపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. గవర్నర్ బిల్లులు నిలిపివేస్తే ముఖ్యమంత్రి కోర్టును ఆశ్రయించకుండా గవర్నర్‌తో చర్చలు జరపవచ్చని, ప్రధాని, రాష్ట్రపతిని కూడా కలిసి పరిష్కారాలు కనుక్కోవచ్చని కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదన వినిపించారు.రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు అకారణంగా తమ విధులు నిర్వహించకపోతే కోర్టులు చేతులు కట్టుకుని కూర్చోవాలా? అని ధర్మాసనం ప్రశ్నించింది. బిల్లుల ఆమోదానికి (%ఖజూజాతీశీఖుశ్రీ ఎఱశ్రీశ్రీం%) గవర్నర్‌కు, రాష్ట్రపతికి రాజ్యాంగంలో ఎక్కడా నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశించలేదని మెహతా తెలియజేశారు. అయితే తప్పు జరిగినప్పుడు దిద్దుబాటు ఉండాల్సిందేనని, సుప్రీం కోర్టు రాజ్యాంగ పరిరక్షకురాలని సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ స్పష్టంచేశారు. ఈ సమస్యపై మళ్లీ 26న విచారణ జరగనుంది. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రుల మధ్య సంఘర్షణ వైఖరి కొనసాగుతుండడం పాలనా వ్యవహారాలకు ప్రతిబంధకమవుతోంది. కేరళ, తమిళనాడు, ఢిల్లీ రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలకు రాజకీయ ప్రత్యర్థులుగా గవర్నర్లు వ్యవహరించడం చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని గవర్నర్ల వైఖరిని తప్పుపట్టడం తెలిసిందే.శాసనసభ ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదానికి పంపినప్పుడు దానిని తాను సమ్మతిస్తున్నానని లేదా సమ్మతిని నిలిపివేస్తూ రాష్ట్రపతి పరిశీలనకు పంపిస్తున్నానని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడం గవర్నర్ బాధ్యత. ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని తెలియజేస్తూ తిరిగి శాసనసభకు పునఃపరిశీలనకు పంపడం తప్పనిసరి. అదే బిల్లును సవరణతో శాసనసభ ఆమోదించి పంపితే గవర్నర్ వెంటనే ఆమోదించక తప్పదు. రాజ్యాంగ పరమైన ఈ ప్రక్రియకు విరుద్ధంగా గవర్నర్లు తమ బిల్లులను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారని, అభ్యంతరాలుంటే తమకు తెలియజేయడం లేదని, రాష్ట్రపతి పరిశీలన కోసం పంపడం లేదని ఆరోపిస్తూ తమిళనాడు, కేరళ, పంజాబ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలు గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. వీటన్నిటిలో తమిళనాడు గవర్నర్ వ్యవహారం అత్యంత వివాదాస్పదమైంది.శాసనసభ పంపిన బిల్లులను ఎలాంటి పరిశీలన చేయకుండా, మూడేళ్లుగా గవర్నర్ తనవద్దే అట్టే పెట్టుకోవడం వివాదాలకు దారి తీసింది. ఈ వివాదంపైనే సుప్రీం కోర్టు బిల్లుల ఆమోదానికి గవర్నర్‌కు, రాష్ట్రపతికి గడువు నిర్దేశిస్తూ తీర్పు వెలువరించడం సంచలనం కలిగించింది. ఇది రాజ్యాంగపరమైన రగడగా మారి విచారణ సాగుతోంది. గతంలో కూడా తమిళనాడు ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య విభేదాలు తలెత్తి ప్రతిష్టంభన ఏర్పడిన సంఘటనలు ఉన్నాయి. గవర్నర్లు కొందరు గాడితప్పి నడుస్తున్నా లేదా రాజ్యాంగానికి అతీతులుగా వ్యవహరిస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. తమ ప్రభుత్వాలు లేని రాష్ట్రాలను గవర్నర్లు ముప్పుతిప్పలు పెట్టడం కేంద్ర ప్రభుత్వానికి ఆనందం కలిగిస్తోందన్న అనుమానాలు కలుగుతున్నాయి.అంతేకాదు పరోక్షంగా ఆయా గవర్నర్లకు వత్తాసు పలుకుతున్నారేమో అన్న ప్రశ్నలు వస్తున్నాయి. గవర్నర్ అంటే ఒక రాష్ట్రానికి రాజ్యాంగ అధిపతి. కేంద్ర స్థాయిలో రాష్ట్రపతికి ఉన్న అధికారాలు, విధులు రాష్ట్ర స్థాయిలో గవర్నర్‌కు ఉంటాయి. అయినాసరే ముఖ్యమంత్రి, మంత్రిమండలి సలహాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం రాజ్యాంగ విధి. అయితే కేంద్రం లోను, రాష్ట్రాల్లోను వివిధ రాజకీయ వ్యవస్థలు పాలించడం ప్రారంభం కావడంతో రాజ్యాంగపరంగా అనుసరించాల్సిన విధానాలు గాడి తప్పుతున్నాయి. 1935 నాటి చట్టం ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వం ఆనాడు గవర్నర్లకు విపరీతమైన అధికారాలను కట్టబెట్టింది. బ్రిటిష్ ప్రభుత్వ ఏజెంట్లుగా అప్పటి గవర్నర్లు వ్యవహరించేవారు. ఆ పోకడ ఇప్పటికీ కొంతమంది గవర్నర్లలో కనిపిస్తుండడంతో వివాదాలు తలెత్తుతున్నాయి.గతంలో ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా రామ్‌లాల్ ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌ను కాదని నాదెండ్ల భాస్కర్రావును ముఖ్యమంత్రి స్థానంలో రాజ్యాంగ విరుద్ధంగా కూర్చోబెట్టడం ఎంతటి ఆందోళనలకు దారి తీసిందో తెలిసిందే. ఇలాంటి సంఘటనల వల్ల గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. కేంద్ర ప్రభుత్వం నియమించిన గవర్నర్లు ప్రజలకు జవాబుదారీ అవుతారా?అలాగే వారికి శాసనాధికారాలు ఉంటాయా? అన్నది ఆత్మపరిశీలన చేసుకోవాలి. వారికి ఉండే అధికారాలన్నీ శాసనసభ ఆమోదించిన బిల్లులను పరిశీలించి తీర్పు ఇవ్వడమే. ఈ అంశాలనే సుప్రీం కోర్టు ధర్మాసనం ప్రశ్నిస్తోంది. గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా తమకు సంక్రమించిన విధులను నెరవేర్చవలసిన బాధ్యత ఉందని సూచిస్తోంది. ఆ బాధ్యత సక్రమంగా నెరవేరనప్పుడు న్యాయస్థానం జోక్యం చేసుకోవడం తప్పవుతుందా? రాజ్యాంగాన్ని రక్షించవలసిన ధర్మస్థానం చేతులను కట్టిపడేస్తారా అని ప్రశ్నిస్తోంది. గవర్నర్లకు, అధికారపక్షానికి ముఖ్యంగా ముఖ్యమంత్రికి, మంత్రి మండలికి మధ్య వ్యక్తిగత విభేదాలు, వ్యవస్థాపరమైన సంఘర్షణలు చిలికిచిలికి గాలివానలా చెలరేగిపోతుండటం ఎవరికీ మంచిది కాదు. రాజ్యాంగ ప్రతినిధులు రాజకీయ రగడగా మారకూడదని రాజకీయ, న్యాయ నీతిజ్ఞులు సూచించడంలో తప్పులేదు.

# పెన్షనర్లపై చిన్నచూపు తగదు



దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల భవితవ్యం ప్రమాదపుటంచులపై ఉంది. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న చట్టాలు ఉద్యోగులు, పెన్షనర్ల భద్రతపై కత్తిలా వ్రేలాడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రమాదం లేకపోయినా ప్రమాదపు అంచులపై కాలం నడక తప్పడంలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదం పొందిన 'ఫైనాన్షియల్ బిల్లు- 2025' పెన్షనర్ల పాలిట శాపంగా మారింది. ఆ బిల్లులో స్పష్టంగా లోక్ మత్ కమిషన్ చేసిన పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ఉపసంహరించుకోవాలన్న సూచనలు పొందుపరిచారు. కనుక 2026లో బిల్లు ఆచరణలోకి వచ్చే నాటినుండి పెన్షనర్ల పదవీ విరమణ బెనిఫిట్స్‌కు సర్వమంగళం పాడినట్లే? ఇదిలా ఉండగా ఆ బిల్లులోనే పెన్షనర్ల భద్రతకు సంబంధించిన అంశాలకు, సంబంధించి పెన్షన్ పెంపుదలపై ప్రభుత్వం అనుమతుల మేరకు అనే వాక్యం చేర్చడం వలన పెరిగే కరువు భత్యం, వేతన సవరణలు వర్తింపజేయడం ఆయా ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలకు వదిలివేయడం జరిగింది.

అటూ, ఇటూ కాని స్పష్టత లేని వాక్యాలు చట్టంలో మర్మగర్భితంగా చేర్చడం వలన ఆయా ప్రభుత్వాలు పెన్షనర్లకున్న హక్కును లాగేసుకునే (%బంబతీజూ తీఱస్త్రష్ట్ర%) ప్రమాదం సైతం పొంచి వుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 2014, ఏప్రియల్ నుండి రిటైర్ అయిన 8 వేల మంది రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 16 లక్షల గ్రాడ్యుయేటీతోపాటు, పెన్షన్ కమిటేషన్, దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్, ఎర్నడ్ లీవు ఎన్‌క్యాస్‌మెంట్ సొమ్ములు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టింది. రిటైర్ ఉద్యోగుల ఈ బకాయిల మొత్తం రూ. 9 వేల కోట్లు పైమాటే నని ఒక అంచనా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ బకాయిలు ఎప్పుడు మంజూరు చేస్తుందోనని రిటైర్ ఉద్యోగులు ఏడాదిన్నర కాలంగా ఎదురు చూస్తున్నారు. 1982లో సుప్రీం కోర్టు రిటైర్ ఉద్యోగి డియస్ నకాలి కేసులో పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే దయాదాక్షిణ్యం కానేకాదు.ఉద్యోగుల గత సేవలను దృష్టిలో ఉంచుకొని పెన్షన్ పొందే హక్కు వారికి సంక్రమిస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంతోపాటు, ఉద్యోగులతో సమానంగా కరువు భత్యం, పే కమిషన్ పెన్షన్లు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఆ తీర్పు ఇచ్చిన రోజునే డిసెంబర్ 17నే దేశవ్యాప్తంగా రిటైర్ ఉద్యోగులు పెన్షన్ డేగాజరుపుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పెన్షనర్ల గురించి సానుభూతితో ఆలోచించే స్థితి కనిపించడం లేదు. ఇక పోతే మరో పిడుగులాంటి సమాచారం ఏమంటే! ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన ఆత్మీయ మిత్రుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులను అర్థాంతరంగా తొలగించే హక్కును చట్టంగా చేయబోతున్నట్లు సమాచారం ఉంది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ అధికారంలోకి రాగానే ఆర్థిక స్థిరత్వం పేరుతో లక్షలాది మంది ఉద్యోగులను తొలగించారు.ప్రపంచ దేశాలపై ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వేశారు. ఇదే బాటలో మన నరేంద్ర మోడీ కొందరు పనిచేయని ఉద్యోగులను, మరికొందరు అవినీతిపరులైన ఉద్యోగులను, రెడ్ టేపిజం ప్రదర్శించి ప్రజలను చులకనగా చూసే ఉద్యోగులపై వేటు వేసే పేరుతో రాజ్యాంగ చట్టంలోని ఆర్టికల్ 311ను సవరించనున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311(1) అనేది ఉద్యోగిని అర్థాంతరంగా డిస్మిస్ చేయడాన్ని లేదా తొలగించడాన్ని, ర్యాంకు తగ్గించడంలో ప్రభుత్వ చర్యలనుండి భద్రత కల్పిస్తుంది. ఇక ఆర్టికల్ 311 (2) నిబంధనలు కేవలం క్రిమినల్ కేసులో శిక్షపడ్డప్పుడు, మరికొన్ని తీవ్రమైన సందర్భాల్లో చర్యలు తీసుకోవడం, అది ఉద్యోగికి సమాచారం ఇచ్చి, సంజాయిషీ చెప్పుకునే అవకాశం ఇచ్చి మాత్రమే సంబంధిత ఉద్యోగిని తొలగించే అవకాశం ఉంటుంది. రాజ్యాంగంలో ఉద్యోగులకు భద్రత కల్పిస్తున్న 311 ఆర్టికల్‌లో సవరణ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉంది.ఇదే జరిగితే దేశవ్యాప్తంగా ఉన్న 4.5 కోట్లమంది ఉద్యోగుల ఉద్యోగభద్రత ప్రమాదంలో పడినట్లే? అంటే ఈ సంఖ్య దేశ జనాభాలో 3% ఉంటుంది. రాజ్యాంగ చట్టం తయారు చేసిన నాడు ప్రభుత్వంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకం అయినది. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ పరిపాలనలో ఉద్యోగులు పరిస్థితి ప్రభుత్వం దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేది. నిర్దాక్షిణ్యంగా, అర్థాంతరంగా ఉద్యోగులను తొలగించే వారు. ఆ స్థితినుండి మన ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ ముసా యిదాలోనే అంబేద్కర్ ఉద్యోగ భద్రత, ప్రభుత్వాల నుండి రక్షణ కల్పించారు. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలు రావడంతో కాగితాలు బదులు కంప్యూటర్ పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, ఐటి లాంటి రంగాల్లో ప్రైవేటు ఉద్యోగాలు అవకాశంగా రావడం, అటు తర్వాత రెగ్యులర్ నియామకాలకు బదులు ఔట్‌సోర్సింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ ఉద్యోగుల ప్రాధాన్యత తగ్గింది.ఉద్యోగులు కూడా చాలా సందర్భాల్లో చాలా మంది ఉద్యోగులు తమ చేతిలో ఉన్న అధికారం దుర్వినియోగం చేయడం, కొందరు అదే పనిగా అవినీతి రూపాలుగా తమ సేవలను మార్చడం, ప్రజాసేవకులుగా కాకుండా తామేదో ప్రత్యేక వర్గం అన్న భావనలు కొందరు ఉద్యోగుల్లో ఏర్పడి ప్రజలతో సత్సంబంధాలు కోల్పోయిన స్థితి ఉంది. అదే సమయంలో రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల స్థానంలో ఖాళీలు భర్తీ చేయకపోవడం సైతం ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య క్రమానుగతంగా తగ్గిపోయోలా చేసింది. ప్రైవేటు రంగంలో పని చేయని ఉద్యోగులను, పని ఇవ్వలేని ఉద్యోగులను బెంచిపై నుంచి తొలగించే విధానాలు చూసిన పాలకుల్లో తమకు అలాంటి అధికారం ఉండాలనే వాంఛలు ఆధునిక ప్రభుత్వాలకు కలుగుతున్నాయి. ఇప్పటి ఉద్యోగులు పని విధానం కూడా చాలా మారింది. గతంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తమ పని తాము నిబంధనలు, నియమాలు అనుసరించి చేసుకుపోయో వారు. కానీ మారుతున్న రాజకీయ చక్రబంధంలో ఉద్యోగులు పాలకుల చెప్పుచేతల్లో పనిముట్లుగా మారడంతో ఇప్పుడు ఉద్యోగులు పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది.దానివలన ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా ఉండాల్సిన ఉద్యోగుల గౌరవం, వృత్తి నిబద్ధత క్రమంగా క్షీణించాయి. ఫలితంగా ప్రజలకు, ప్రభుత్వాలకు కొరగాకుండాపోయో విచిత్రమైన స్థితి ఏర్పడింది. ఇప్పుడు ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 311 ప్రకారం సంక్రమించిన హక్కులను తొలగిస్తున్నా, సవరిస్తున్నా కనీసం స్పందనలేని స్థితి నెలకొంది. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న చట్టాల్లో మార్పుల్లో లేదా సవరణల్లో ఆర్టికల్ 311 కూడా ఒకటి కావడం పెద్ద విశేషం ఏమీ కాదు? ఇదే జరిగితే ప్రైవేటు ఉద్యోగుల మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేనట్లే! అంతేకాదు నిరంకుశ ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు ఉద్యోగులను వారి చేతిలో పావులుగా మార్చుకోవడానికి సైతం ఈ చట్టసవరణ తోడ్పడే ప్రమాదం కూడా ఉంది. కనుక ప్రభుత్వ ఉద్యోగులలో మార్పు రావడంతో పాటు, ఇలాంటి చట్టాలను సమైక్యంగా ఉద్యోగులు ఎదుర్కొనడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉద్యోగ వ్యవస్థకు మేలు చేసిన వారవుతారు. ప్రభుత్వాలు కూడా ఉద్యోగులు హక్కులను, రాజ్యాంగ స్ఫూర్తితో ఆలోచించి మాత్రమే చట్ట సవరణలకు పోవాల్సి ఉంటుంది.

# నడిచే రాజ్యాంగం-జస్టిస్ సుదర్శన్ రెడ్డి



%కొంత మందిని మనం వాకింగ్ లైబ్రరి అంటుంటాం. అంటే లైబ్రరి నడిచి వస్తుందని కాదు. ఒక వ్యక్తికి అనేక విషయాలపైన అపారమైన జ్ఞానం ఉంటే ఆ వ్యక్తిని వాకింగ్ లైబ్రరి అనడం పరిపాటి. అయితే వాకింగ్ కాన్‌స్టిట్యూషన్ అనే పేరు ఎవరికైనా ఉందా? ఇప్పటి వరకు ఆ పేరు ఎవరికి ఖాయం కాలేదు. కానీ గత 50 ఏళ్లకు పైని భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం మాత్రమే కాకుండా, ఇంటి నుంచి బయటకు కదిలితే ఆయన కోటు పాకెట్‌లో భారత రాజ్యాంగం పాకెట్ బుక్ ఉంటుంది. అది తన కోటులో లేకుండా బయటకు కదలడం నేను చూడలేదు. గత పదిహేను సంవత్సరాలుగా అనేకసార్లు ఆయనతో కలిసి మాట్లాడడం, సభల్లో పాల్గొనడం, ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన సభలకు నిర్వాహకుడుగా వ్యవహరించడం జరిగింది. ఏ సందర్భంలో కూడా ఆయన భారత రాజ్యాంగం పుస్తకం లేకుండా నాకు కనిపించలేదు.ఆయనెవరో కాదు, భారత ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి. ఆయన రాష్ట్రపతి పదవికి (%జూశీర్ర్రాతీవంఱనవత్%) పోటీ చేయడం అనే అంశం చాలా ఆశ్చర్యం. నిజానికి ఆయన అటువంటి పదవులు కావాలని భావించి ఉంటే ఇప్పటికే ఎన్నో అవకాశాలు వచ్చేవి. కాని ఆయన ఎటువంటి రాజకీయ పదవులు కోసం ప్రయత్నిం లేదు. ఇది నేను ఖచ్చితంగా చెప్పగలను. ఆయన సుప్రీంకోర్టు నుంచి పదవీ విరమణ పొందిన తర్వాత ఎన్నో పదవులకు అవకాశం ఉండింది. కానీ ఆయన అటువైపుగా ఆలోచించలేదు. కారణం, ఏమిటంటే, ఆయన ఎప్పుడైనా ఏదైనా చేయాలనుకునేవాడు, కావాలనుకునేవాడు కాదు. ఇప్పుడు కూడా ఏదో కావాలనుకునే కోరికతో ఉపరాష్ట్రపతిగా పోటీ చేయడం లేదు. తన బాధ్యతగా ఇది చేయాలని తాను రంగంలోకి దిగాడు. ఆయనను ఉపరాష్ట్రపతిగా రంగంలోకి దింపింది కేవలం అంటే కేవలం భారత రాజ్యాంగ పరిరక్షణ మాత్రమే. ప్రస్తుతమున్న రాజకీయ పరిస్థితుల్లో ఈ కర్తవ్యం నిర్వర్తించాలని ఆయన నిర్ణయించుకున్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీలు, ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్లక్షం చేస్తున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న అనేక అంశాలను పక్కకు తోసేసి, తమ ఎజెండాను అమలు చేస్తున్నాయని ఆయన ఇటీవల అనేక సభల్లో మాట్లాడారు. అంతేకాకుండా రాజ్యాంగబద్ధంగా నిర్మితమైన చట్టసభలు, న్యాయ వ్యవస్థ, అధికార వ్యవస్థతో అనేక సంస్థలు నిర్వీర్యం అయిపోతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

అదే సమయంలో కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ రాజ్యాంగ పరిరక్షణ దాన్ని బలంగా వినిపిస్తున్నాయి. దానికి ఒకే సంకేతంగా సుదర్శన్ రెడ్డి ఎప్పటి నుంచో తన వెంట ఉంచుకొంటున్న మినీ రాజ్యాంగం పుస్తకాన్ని రాహుల్ గాంధీ లాంటి వాళ్లు వెంటపెట్టుకుంటున్నారు. అందుకోసం యాత్రలు చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం సుదర్శన్ రెడ్డిని బలపరుస్తున్న 'ఇండియా' కూటమి పక్షాలన్నీ కూడా రాజ్యాంగ రక్షణ కోసం మాట్లాడుతూనే ఉన్నాయి. సుదర్శన్ రెడ్డి ఈ రోజుకు ఈ రోజు రాజ్యాంగ రక్షణ కావాలనుకోవటం లేదనే విషయాన్ని ముందే చెప్పాను. అంతేకాకుండా 'ఇండియా' కూటమి పక్షాల రాజకీయ భావాలన్నీ సుదర్శన్ రెడ్డిలో ఉన్నాయి. ఇది మరొక అంశం. 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్‌సతో పాటు ఉన్న పక్షాలలో కమ్యూనిస్టులు, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ, సోషలిస్టు భావజాల వారసత్వం కలిగిన సమాజ్ వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, వాటితో పాటు కుల వివక్ష, ప్రాంత వివక్షలకు పోరాడుతున్న డిఎంకె, గత కొంత కాలంగా మత తత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న తృణమూల్, ఇంకా ఇతర ప్రజాస్వామిక, సెక్యులర్ భావజాలం కలిగిన వాళ్లు ఉన్నారు.

ఈ భావాల మొత్తం రూపమే జస్టిస్ సుదర్శన్ రెడ్డి. ఆయన విద్యార్థిగా ఉన్న సమయంలోనే ప్రముఖ సోషలిస్టు సిద్ధాంతకర్త రామ్ మనోహర్ లోహియా భావాలకు ఆకర్షితులయ్యారు. ఆ చైతన్యంతోనే 1974 ప్రాంతంలో ప్రారంభమైన జెపి ఉద్యమంలో పాల్గొన్నారు. 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని వ్యతిరేకించి తన ప్రజాస్వామ్య ఆకాంక్షను ఎత్తి పట్టారు. 1971లో న్యాయవాదిగా తన వృత్తిని చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగ అధ్యయనం, దాని రక్షణ కోసం పని చేయడం జీవితంలో భాగమైపోయింది. ఆ తర్వాత 1993, మే 2వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియామకం జరిగినప్పటి నుంచి 2011 జులై, 7వ తేదీన పదవీ విరమణ పొందే వరకు ఆయన వెలువరించిన తీర్పులు ఎన్నో రాజ్యాంగ ప్రతిష్ఠను ఎత్తిపట్టాయి. అందులో సల్వాజుడుం పైన ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగం విశిష్టను దాని గొప్పతనాన్ని ఉన్నతంగా నిలబెట్టాయి. అదే విధంగా, పేదల పక్షాన నిలబడడంలో ఒక జడ్జిగా ఎన్నో ప్రయత్నాలు చేశారు.

అసైన్డ్ భూములు ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం స్వాధీనం చేసుకుంటే, ఇతర పట్టా భూములకు ఇచ్చే నష్ట పరిహారం ఇవ్వాలని, అంతకన్న తక్కువ ఇవ్వడానికి లేదని గొప్ప తీర్పు ఇచ్చారు. ఇట్లా ఎన్నైనా చెప్పుకుంటూ పోవచ్చు. అంటే రాజ్యాంగ రక్షణతోపాటు, ప్రజల, ప్రత్యేకించి ఆదివాసుల, దళితుల, పేదల హక్కుల రక్షణ కూడా ఆయన తన కర్తవ్యంలో చేర్చుకున్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇతరులతో వేరు చేసి చూడడానికి ఇంకొక విశేషాన్ని చెప్పుకోవాలి. ఆయన భారత రాజ్యాంగాన్ని సరైన రీతిలో అర్థం చేసుకున్నారనడానికి మరొక ఉదాహరణ. ఆర్టికల్ 38 అమలు, భారత దేశంలోని చాలా సమస్యలకు పరిష్కారం ఆర్టికల్ 38లో ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ఆయన తన సమయాన్ని, మేధస్సును పూర్తిగా ఉపయోగించారు.ఆ సందర్భంలో ఎన్నో సార్లు జస్టిస్ సుదర్శన్ రెడ్డి భారత దేశంలో పెరుగుతున్న అసమానతలు అన్ని సమస్యలకు కారణమని మాతో చెప్పేవారు. ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలను తొలగించడం, అంతేకాకుండా అసమానతలు పెరగకుండా చర్యలు తీసుకోవడం లాంటి బాధ్యతలను ప్రభుత్వాలు తీసుకోకపోవడం వల్లనే అనేక ఉద్యమాలు, ఆందోళనలు వస్తున్నాయని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. భారత రాజ్యాంలోని ఆర్టికల్38 అమలు కోసం ప్రత్యేక ప్రభుత్వ విభాగం గానీ, వీలైతే ప్రత్యేక మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేయాలని ఆయన భావించారు. నిజానికి ఇది గొప్ప ఆలోచన. ఆయన సామాజిక మార్గదర్శకానికి, భవిష్యత్ దర్శనానికి ఇది ఒక మచ్చు తునక.

ఈ రోజు 'ఇండియా' కూటమి తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రాత్మకమైనది. 'ఇండియా' కూటమిలోని పార్లమెంటు సభ్యులు మాత్రమే కాకుండా ఎన్‌డిఎలోని సభ్యులందరూ ప్రత్యేకించి ఎస్‌సి, ఎస్‌టి ఇతర ప్రజాస్వామిక భావాలు కలిగిన పార్లమెంటు సభ్యులంతా తమ తమ పార్టీ ఆజ్ఞలను ధిక్కరించి రాజ్యాంగ రక్షణ కోసం, ప్రజా వ్యవస్థల మనుగడ కోసం నిరంతరం తపిస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి వైపు నిలబడడం చారిత్రక సందర్భమవుతోంది. తెలుగు రాష్ట్రాలలోని అన్ని రాజకీయ పార్టీల తమ తమ అభిప్రాయాలను పక్కన పెట్టి ఈ ఒక్కసారి రాజ్యాంగ రక్షణకు అండగా నిలబడాల్సిన అవసరమున్నది.

# కేబుల్ వైర్ల కట్.. ఇంటర్నెట్ స్టాప్: ప్రభుత్వ ఉద్యోగులు, గృహిణిల ఆవేదన

గ్రేటర్ హైదరాబాద్‌లో కేబుల్ వైర్లను కట్ చేస్తుంటే.. ప్రభుత్వ విభాగాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతున్నాయి. దీంతో ఇటు ప్రభుత్వ అధికారులు, అటు ప్రైవేట్ బహుళ జాతి కంపనీల ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కేబుల్ తీగలు.. ప్రజల పాలిట యమపాశాలుగా మారినాయంటూ విద్యుత్ విభాగం నగరంలోని విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లపై చర్యలు తీసుకుంటుంది. అధికారికంగా అనుమతులు ఉన్న కేబుల్ వైర్లను వదిలేసి.. అధికారిక అనుమతులు లేని కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ, కేబుల్ వైర్లను కట్ చేస్తుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతున్నాయనేది ప్రధాన విమర్శగా మారింది. మరో వైపు ఇండ్లలో మహిళలకు, వర్క్‌ఫ్రం హోం చేసే ప్రైవేట్ ఉద్యోగులకు, కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతున్నాయి. ఫలితంగా సాంకేతిక వ్యవస్థతో పనిచేసే వారి విధులు, వినోదాలు పూర్తిగా ఆటంకం ఏర్పడుతుంది.

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ..

కేబుల్ వైర్లు కట్ చేయడంతో ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతున్నాయి. దీంతో ఆయా కార్యాలయాల్లో ఇటు ప్రజలకు అందించే సేవల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ కారెస్పాండెన్స్ చేయడం, బట్వాడా చేయం గగనంగా మారుతోందనేది పలువురు ప్రభుత్వ ఉద్యోగులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈఆఫీసులో పనిచేసే వారికి నెట్ సౌకర్యం తప్పనిసరి.. ఆర్‌టిఏ లాంటి సంస్థల్లోనూ సర్వర్లు పూర్తిగా డౌన్ అవుతూ.. చేసే పనులు నిలిచిపోయి.. విధులు వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆన్‌లైన్‌లో సేవలు, ఫిర్యాదులు, రిమార్క్ వంటివి వేగంగా జరిగేందుకు కారవాల్సిన నెట్ లేకపోవడంతో వీరి విధులన్నీ ఇంటికే పరిమితమవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఆన్‌లైన్‌లో సేవలందించే పలు



సంస్థలు కూడా కేబుల్స్ వైర్లను కట్‌చేస్తే చాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ సంస్థల్లో వాహనాలు కొనుగోలు, సూపర్ మార్కెట్లో, మల్టీలేవల్ కాంప్లెక్స్‌లలోనూ నెట్ సేవలు కరువయ్యాయి. దీంతో వారంతా విద్యుత్ అధికారుల చర్యలపై అసహనం వ్యక్తంచేస్తున్నారు.

ఇండ్లలో ఉండే గృహిణులు నిత్యం టీవీలల్లో వరుసగా ప్రసారమయ్యే సీరియళ్ళను, వెబ్ సిరీస్‌లను చూసే వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు పలువురు మహిళలు వెల్లడిస్తున్నారు. కేబుల్ వైర్లు కట్ చేయడంతో ఇంటర్నెట్ నిలిచిపోతుంది. దీంతో టీవీలల్లో, ఓటిటిల్లో ప్రసారాలు నిలిచిపోతున్నాయి. గృహిణిలు.. ఎలా అంటూ.. నెట్ ఉన్న ఇండ్లలోకి వెళ్ళి తమతమ సీరియళ్ళను చూస్తూ.. హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకుంటున్నారు. వర్క్ ఫ్రం హోం విధానంలో ఉద్యోగాలు చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు నెట్‌లేక తమతమ విధులను నిర్వర్తించలేక పోతున్నట్టు పలువురు ఇంజనీర్లు అసహనం వ్యక్తంచేస్తున్నారు. పలు దరఖాస్తులు, సర్టిఫికేట్లు వంటివి కంప్యూటర్ ద్వారా చేసే ప్రక్రియలేక వారు ఇతర ప్రాంతాల్లోకి వెళ్ళి నెట్ ఉన్న చోట విధులను నిర్వర్తించే పరిస్థితి నెలకొనడంపై సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. పిల్లలు కూడా ఇంటర్నెట్ లేక వీడియోగేమ్స్ లేక సతమతమవుతున్నట్టు వారి మిత్రులు వెల్లడిస్తున్నారు.

# కొండాపూర్‌లో రేవ్ పార్టీ



గచ్చిబౌలి: అపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్న రేవ్ పార్టీపై పోలీసులు దాడి చేశారు. ఈగిల్ తెలంగాణ, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అ యిన వారిలో తేజ, విక్రమ్, నీలిమా, చందన్, పురుషోత్తంరెడ్డి, భార్గవ్ ఉ న్నారు. వీరి నుండి 20 గ్రాముల కొకైన్, 8 ఎక్సటాసి పిల్స్, 3 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం%%% పెడ్లర్ అయిన తేజ (28), విక్రమ్‌లు తూర్పు గోదావరికి చెందిన వారు. తేజా క్లౌడ్ కిచన్, విక్రమ్ పౌల్ట్రి బిజినెస్ చేస్తున్నారు.వారి స్వస్థలం అయిన రాజమండ్రికి చెందిన మన్నే నీలిమ (41) ముగ్గురు స్నేహితులు. చందన్ (20) కర్ణాటకకు చెందినవాడు. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతూ సప్లైయర్‌గా పనిచేస్తున్నాడు. పురుషోత్తం రెడ్డి (36) కొండాపూర్ రాజారాజేశ్వరి కాలనీలో వైన్స్ షాపు నిర్వహిస్తున్నాడు. భార్గవ్ (31) గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. రాహుల్ డ్రగ్స్ సప్లయర్. తేజ, విక్రమ్ నీలిమకు ముందుగానే డ్రగ్స్ తీసుకునే అలవాటు ఉండడంతో తరుచు కలుసుకొని డ్రగ్స్ తీసుకునేవారు. తేజ బెంగుళూర్ వెళ్లినప్పుడు అక్కడ రాహుల్ అనే వ్యక్తిని కలిశాడు. రాహుల్ కొకైన్ సరఫరా చేయడంతో తేజ అతని వద్ద కొకైన్ కొనుగోలు చేసి విక్రమ్, నీలిమతో కలిసి రాజమండ్రిలో తీసుకునేవారు. అదేవిధంగా గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలను నిర్వహించేవారు. అనంతరం నీలిమ ఉద్యోగరీత్యా హైదరాబాద్‌కు వచ్చింది. అందరు కలిసి కొండాపూర్‌లోని సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను అద్దెకు తీసుకొని తరుచు కలుసుకొని డ్రగ్స్ తీసుకునేవారు. చందన్ అనే ట్రాన్స్‌పోర్ట్ ద్వారా బెంగుళూర్ నుండి డ్రగ్స్‌ను కొనుగోలు చేసేవారు. కాగా చర్మకాంతిని పెంచే ఐవి ఇంజక్షన్లను తేజ తీసుకునేవాడు. దానికోసం సెలబ్రెటిలు తీసుకునే గ్లూటాహియోన్ విటమిన్‌ను ఉపయోగించేవాడు.కాని దాని ధర తెలంగాణలో ఎక్కువగా 40 వేలు ఉండడంతో బెంగుళూర్‌లో తక్కువ ధరకు (11వేలకు) దొరకడంతో దానిని రాహుల్ ద్వారా కొనుగోలు చేసి తెప్పించుకునేవాడు. దాని ప్రకారంగానే గ్లుటాక్స్ 5జీ బ్రాండ్‌తో పాటు కొకైన్‌ను డిటిడిసీ ద్వారా పార్సెల్‌లో రప్పించుకునేవాడు. అనంతరం కొండాపూర్ ఇతర ప్రాంతాలలో రేవ్ పార్టీల పేరుతో డ్రగ్స్‌ను అందరూ తీసుకునేవారు. అదే క్రమంలో విశ్వసనీయ సమాచారం ప్రకారం కొండాపూర్‌లో సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్న రేవ్ పార్టీపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేస్తున్న మణిదీప్ 2023లో గోవాలో ఇచ్చిన రేవ్ పార్టీకి నిందితులంతా హాజరైనట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మణిదీప్‌కు గల సంబంధాలపై ఆరా తీస్తున్నారు. రాహుల్ పరారీలో ఉన్నాడు. పట్టుబడ్డ నిందితుల్లో నీలిమకు 3 రకాల డ్రగ్స్, తేజకు 5 రకాల డ్రగ్స్, పురుషోత్తమ్ రెడ్డి, విక్రమ్, భార్గవ్ లకు ఒక రకమైన డ్రగ్స్ టెస్ట్ పాజిటివ్ వచ్చింది. సప్లయర్ చందన్‌కు ఎటువంటి డ్రగ్ నిర్ధారణ కాలేదని ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాహుల్‌ను మోడీ, రేవంత్ ముంచడం ఖాయం ముంచడం ఖాయం

హైదరాబాద్ : బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఇ ద్దరూ కలిసి రాహుల్‌గాంధీకి పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జోస్యం చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సిఎం రేవంత్‌రెడ్డి కలిసి ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ (రేవంత్ రెడ్డి) ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సిఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని ధ్వజమెత్తారు. పేదల ఖాతా ల్లో రూ.15లక్షలు వేస్తామని మోడీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చే యలేదంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిజెపి సీనియర్ నాయకులు అలూరి విజయభారతి, ప లువురు బిజెపి నేతలు కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అధికార కాం గ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజె పి పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా, తెలంగాణకు ద్రోహం చేయడంలో మాత్రం కలిసి పనిచేస్తున్నాయని సంచలన ఆ రోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి, ప్రధాని మోడీల మధ్య అంతర్గత ఒప్పందం ఉందని, దానివల్ల తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతూ, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడానికి తాపత్రయ పడుతున్నారని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఆ కత్తెర పట్టుకుని జాగ్రత్తగా తిరగండి సెటైర్ వేశారు. సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన రేవంత్ రెడ్డి, గతంలో కెసిఆర్ పునాది వేసిన భవనాలను ప్రారంభించి వచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు చూసి ప్రజలు



నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేయకపోవడం పట్ల కెటిఆర్ మండిపడ్డారు. గోదావరి నీళ్లను దిగువకు పంపి చంద్రబాబు కడుతున్న బనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇది మోడీ, చంద్రబాబు ఆదేశాల మేరకే జరుగుతోంది అన్నారు. మోడీ, చంద్రబాబు ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి గోదావరి నీళ్లను కిందికి పంపించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం నీళ్లు ఆగకుండా, గోదావరి నీళ్లు కిందికి వెళ్లి చంద్రబాబు కడుతున్న బనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలనేది కేంద్రంలోని బిజెపి, రేవంత్‌కు ఇచ్చిన ఆదేశం అని, అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారని అన్నారు.రాష్ట్రంలో ఒకవైపు యూరియా కొరత ఉంటే, మరోవైపు రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో సమావేశాలు పెట్టుకున్నారని కెటిఆర్ విమర్శించారు. యూరియా కొరతకు ఆపరేషన్ సిందూర్ కారణమని బిజెపి ఎంపీలు చెబుతున్నారని, అందుకే చైనా నుంచి ఎరువులు రాలేదని అంటున్నారని పేర్కొన్నారు. అసలు మనకు చైనాతో యుద్ధం జరిగిందా..? అని అడిగారు. రేవంత్‌పై మాట పడకుండా బిజెపి కాపాడుతోందని ఆరోపించారు.తెలంగాణకు ద్రోహం చేయడంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని కెటిఆర్ అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు, విభజన హామీలు %-% అన్నింటిలోనూ బిజెపి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. లక్షల ఉద్యోగాలు కల్పించే ఐటీఐఆర్ ప్రాజెక్టును బిజెపి రద్దు చేసిందని, హైదరాబాద్‌లోని డిఫెన్స్ కారిడార్‌ను కాదని బుందేల్‌ఖండ్‌కు తరలించిందని ఆరోపించారు. కేన్స్, మైక్రాన్ వంటి సంస్థల రూ. 10 వేల కోట్లకు పైగా పెట్టుబడులను కూడా గుజరాత్‌కు తరలించారని వివరించారు. పారిశ్రామిక రంగంలో అన్యాయం, విద్యా, సాగునీటి రంగాల్లో బిజెపి తీవ్ర మోసం చేసిందన్నారు. తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాల, మెడికల్ కాలేజీ, ఐఐఎం వంటి విద్యా సంస్థలను కూడా బిజెపి ఇవ్వలేదని గుర్తు చేశారు.అలాగే, పసుపు బోర్డును చిన్న రూమ్‌కు పరిమితం చేసిందని, కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు జాతీయ హోదా ఇవ్వలేదని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలు దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా ఎనిమిది చొప్పున ఎంపీ స్థానాలను పంచుకున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి హామీల వైఫల్యాలపై బిజెపి ఎంపీలు ఏనాడు ప్రశ్నించడం లేదని అన్నారు. కానీ రేవంత్‌కు రక్షణగా కెసిఆర్‌పై మాత్రం విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అమృత్ స్కాం, హెచ్‌సియు భూముల స్కామ్‌లపై ఆధారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం చర్యలు తీసుకోవడం లేదని కెటిఆర్ ప్రశ్నించారు.గత పదేళ్లలో కెసిఆర్ చేసిన పాలనను ప్రజలు మర్చిపోయారని, అందుకే ఇప్పుడు యూరియా వంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలు నమ్మి మోసపోవద్దని తాము ఆరోజు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో చెప్పిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా అందరినీ మోసం చేస్తోందని పేర్కొన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజలు తీర్పు ఇవ్వాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

## వెండి ఆల్‌టైమ్ రికార్డు

ముంబై : బంగారం మాదిరుగానే వెండి ధర కూడా పరుగులు పెడుతోంది. సోమవారం కిలో వెండి ధర రూ.1000 పెరిగి రూ.1,21,000 కు చేరుకుంది. ఇక 24 క్యారెట్ల బంగారం రూ.1,01,660 గా ఉంది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబిజెఎ) ప్రకారం, ఆగస్టు 25న వెండి ధరలు కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది. ఒక కిలో వెండి రూ.2,227 పెరిగి రూ.1,16,133కు చేరింది. గత శుక్రవారం వెండి ధర రూ.1,13,906గా ఉంది. బంగారం ధర కూడా పెరిగింది. కేడియా కమోడిటీ అంచనాల ప్రకారం, 2025 చివరినాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలు తాకవచ్చు. మనీకంట్రోల్ అంచనా ప్రకారం, వెండి 34% పెరిగి రూ.1.46 లక్షల వరకు వెళ్లే అవకాశం ఉంది. సిటీగ్రూప్ నివేదిక మాత్రం ధర రూ.1.20 లక్షల నుంచి రూ.1.30 లక్షల మధ్యలో ఉండవచ్చని సూచిస్తోంది. అదే సమయంలో బంగారం ధర ఈ సంవత్సరం రూ.1.04 లక్షల వరకు పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## విద్యార్థుల ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య:హరీష్‌రావు



ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి వెళ్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. వెంటనే వారిని విడుదల చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను రేవంత్‌రెడ్డి తన వద్ద పెట్టుకున్నది అని నిలదీశారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ రేవంత్‌రెడ్డి ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని, మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా..? అని ప్రశ్నించారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చారని మండిపడ్డారు. కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం..కెసిఆర్ హయాంలో ఒయులో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా ఆయన చేసింది ఏముంది..? అని అడిగారు.జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు.. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు..నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని అన్నారు. 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది, విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది అని మండిపడ్డారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరని పేర్కొన్నారు.ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు..పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు అని చెప్పారు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తారని, ఉద్యోగాల పేరిట రేవంత్‌రెడ్డి చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తారని హెచ్చరించారు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ పక్షాన హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## ఖైరతాబాద్ బడా గణేష్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు.. ఎన్ని రోజులంటే?

: ఖైరతాబాద్ బడా గణేష్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ హైదరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షలు ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే 6వ తేదీ వరకు అమలులో ఉండనున్నట్లు పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయమార్గాల్లో వెళ్లాలని కోరారు.వివి స్టాట్యూ నుంచి వయా రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను నిరంకారి జంక్షన్ వైపు మళ్లిస్తారు.ఓల్డ్ సైఫాబాద్ పిఎస్ నుంచి బడా గణేష్ వైపు వెళ్లే వాహనాలను రాజ్‌దూత్ లైన్ వైపు అనుమతించరు. అక్కడి నుంచి ఇక్బాల్ మినర్ వైపు మళ్లిస్తారు.

ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ థియేటర్ వైపు వయా మింట్ కాంపౌండ్ నుంచి వచ్చే వాహనాలను సెక్రటేరియట్ టెంపుల్ ఎక్స్ రోడ్డు మీదుగా తెలుగుతల్లి జంక్షన్ వైపు మళ్లిస్తారు.

నెక్లెస్ రోటరి నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి జంక్షన్ లేదా ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు అనుమతిస్తారు.నిరంకారి నుంచి ఖైరతాబాద్ పోస్ట్ ఆఫీస్ లేన్ మీదుగా ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వచ్చే వాహనాలను అనుమతించరు. పోస్ట్ ఆఫీస్ నుంచి ఓల్డ్ సైఫాబాద్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.%బడా గణేష్‌ను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్య రానుండడంతో కొన్ని జంక్షన్లు రద్దీగా ఉండనున్నాయి. ఖైరతాబాద్, షాదన్ కాలేజీ, నిరంకారి, ఓల్డ్ సైఫాబాద్ పిఎస్, మింట్ కాంపౌండ్, నెక్లెస్ రోటరీ.%నెక్లెస్ రోడ్డు, ఎన్‌టిఆర్ గార్డెన్ వైపు నుంచి బడా గణేష్‌ను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు వాహనాలను రేస్ రోడ్డు, ఎన్‌టిఆర్ ఘాట్, హెచ్‌ఎండిఏ పార్కింగ్, ఐ మ్యాక్స్ ఎదురుగా ఉన్న ఓపెన్ ప్లేస్, సరస్వతీ విద్యా మందిర్ హైస్కూల్, ఐ మ్యాక్స్ థియేటర్ ఎదురుగా ఉన్న ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేయాలి.

## పారిపోయేందుకు గోడ దూకిన ఎంఎల్ఎ

పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ )పలువురు నేతల ఇళ్లపై దాడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఈడీ అధికారులు ముర్షిదాబాద్ జిల్లా లోని తృణమూల్ కాంగ్రెస్ ఎంఎల్ఎ జిబన్ కృష్ణ సాహా నివాసం సహా ఆయనకు సంబంధించిన పలు ప్రదేశాలపై దాడులు నిర్వహించారు. అయితే సోదాల గురించి తెలుసుకున్న ఎమ్ఎల్ఎ తమ ఇంటి మొదటి అంతస్తు నుంచి కిందకు దూకి , గోడ దూకి పారిపోయేందుకు యత్నించారు. ఇంటి బయట కాపలా అధికారులు కృష్ణసాహాను గుర్తించి అదుపు లోకి తీసుకున్నారు. పారిపోయే క్రమంలో ఎమ్ఎల్ఎ తన వద్ద ఉన్న సాక్షాలను ధ్వంసం చేసేందుకు తన మొబైల్ ఫోన్‌ను ఇంటికి సమీపంలోని చెరువు లోకి విసిరేసినట్టు అధికారులు తెలిపారు. మరో రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపామన్నారు.ఇంటి నుంచి పారిపోవడానికి ఎందుకు ప్రయత్నించారనే విషయంపై కృష్ణ సాహాను విచారిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు.అనంతరం ఆయనను కోల్‌కతా లోని ప్రత్యేక ఈడీ కోర్టు ముందు హాజరుపరుస్తామన్నారు. రఘునాథ్ గంజ్ ప్రాంతం లోని ఎంఎల్ఎ అత్తమామలకు చెందిన ఇళ్ల లోనూ సోదాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో 2023 ఏప్రిల్‌లో సీబీఐ అధికారులు కృష్ణ సాహాను అరెస్టు చేశారని, 2025 మేలో ఆయనకు బెయిల్ మంజూరయ్యిందని తెలిపారు. ప్రభుత్వ ప్రాయోజిత ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతోపాటు గ్రూప్ సి, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2018 లో బెంగాల్ సర్కారు రాష్ట్రస్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్ మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో దర్యాప్తు కొనసాగుతోంది.

సత్యమేవ జయతే



# గత పదేళ్లలో అధికారులు ఎన్ని కేజీల బంగారం సీజ్ చేశారో తెలిస్తే.. వామ్మో అనాల్సిందే..!



లెక్కలు చూస్తే చుక్కలు కనిపిస్తాయి. మాకో లెక్కుంది....కానీ బంగారం మాత్రం లెక్క పెట్టలేనంత ఉంది అంటోంది కేంద్ర ఆర్థిక శాఖ. ఒకటి కాదు రెండు కాదు...వేల కిలోల బంగారం పట్టుబడింది. అది కూడా మన దేశంలోనే! నమ్మలేకపోతున్నారా? ఇది కేంద్ర ఆర్థిక శాఖ చెప్పిన పచ్చి నిజం. గత పదేళ్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పసిడి కొండ గురించి తెలుసుకుందామా..కిలో బంగారం చూసి ఉంటారు. నగల షాపుకు వెళితే పది కిలోల నుంచి మహా అయితే వంద కిలోల బంగారు నగల దాకా చూసి ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక శాఖ దగ్గరున్న పసిడి కొండను చూస్తే కళ్లు తిరిగి పడిపోవడం ఖాయం. దేశవ్యాప్తంగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ బంగారంప్రభుత్వం దగ్గర గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. అది ఏకంగా పుత్తడి కొండంత అయింది. గత పదేళ్లలో అధికారులు సీజ్ చేసిన బంగారంఅక్షరాలా 31,772.34 కిలోలట! 2015 నుంచి 2025దాకా పట్టుబడ్డ గోల్డ్ ఇది. అత్యధికంగా 2023-24లో 4,971.68 కిలోల బంగారం సీజ్ చేశారు అధికారులు. దీనికి సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖతాజాగా విడుదల చేసిన లెక్కల్లో తెలిపింది.బంగారం అక్రమ తరలింపునకు సంబంధించి2015-16లో 2,815 కేసులు నమోదు కాగా, 2,972.07 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2016-17లో కేసుల సంఖ్య 1,573కి తగ్గినా, 1,520.24 కిలోల బంగారం పట్టుబడింది. 2017-18లో 3,131 కేసులతో పాటు 3,329.46 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2018-19లో కేసులు 5,092కి పెరిగి, 4,292.29 కిలోల బంగారం సీజ్ చేశారు. 2019-20లో 4,784 కేసులు నమోదై 3,626.85 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2020-21లో కేసుల సంఖ్య 2,034కి తగ్గి, 1,944.39 కిలోల బంగారం మాత్రమే పట్టుబడింది.

2021-22లో 2,236 కేసులతో 2,172.11 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2022-23లో కేసులు 4,619కి పెరిగి, 4,342.85 కిలోల బంగారం సీజ్ చేశారు. అత్యధికంగా 2023-24లో 6,599 కేసులు నమోదు కాగా, 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2024-25లో కేసుల సంఖ్య 3,005గా ఉండగా, 2,600.40 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ సమయాల్లో అక్రమంగా తరలించే బంగారం పట్టుబడితే, దాన్ని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తారు పోలీసులు. అలాగే స్మగుల్డ్ గోల్డ్, ఇక ఎన్నికల సమయాల్లో పట్టుబడ్డ గోల్డ్‌ని కూడా ఐటీ శాఖకు అప్పగిస్తారు. ఐటీ డిపార్ట్‌మెంట్ దానిపై విచారించి, అది సక్రమమే అని తేలితే, ఓనర్లకు ఆ బంగారాన్ని అప్పగిస్తుంది. అయితే గత పదేళ్లలో దాదాపు 32 వేల కిలోల బంగారం ఐటీ శాఖ దగ్గరే ఉండిపోయిందంటే, ఆ గోల్డ్‌ని ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదనే అర్థం. అంటే దేశంలో అక్రమంగా ఎంత బంగారపు లావాదేవీలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

దీని విలువ 32 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.

ఈ గణాంకాలు చూస్తే, కొన్ని సంవత్సరాల్లో కేసుల సంఖ్య తగ్గినా, బంగారం స్వాధీనం పరిమాణం ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. ఇది అక్రమ రవాణా మార్గాల్లో మార్పులు, తనిఖీల తీవ్రత, అంతర్జాతీయ ధరల ప్రభావం వంటి అంశాల మీద, గోల్డ్ స్మగ్లింగ్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## వ్యాపారం

# భారత్‌లోనే ఐఫోన్17 తయారీ



భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. తాజాగా యాపిల్ సంస్థ తన కొత్త మోడల్ 'ఐఫోన్ 17' ఉత్పత్తిని భారతదేశంలో ప్రారంభించింది. నివేదిక ప్రకారం, బెంగళూరులోని ఫాక్స్‌కాన్ కొత్త తయారీ ప్లాంట్‌లో ఈ ఉత్పత్తి లాంచ్ చేసింది. దాదాపు రూ.25,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన ఈ కేంద్రం, చైనా వెలుపల ఫాక్స్‌కాన్‌కు రెండో అతిపెద్ద తయారీ యూనిట్ కావడం విశేషం. భారతదేశంలో ఐఫోన్ తయారీ కేంద్రం ఏర్పాటు అవుతుండటంతో గతంలో 300 మందికి పైగా చైనా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను ఫాక్స్‌కాన్ భారతదేశానికి పంపింది. అయితే ఉత్పత్తి ప్రారంభానికి ముందు చైనా ఈ నిపుణులను అకస్మాత్తుగా వెనక్కి పిలిపించింది. దీంతో ఐఫోన్ 17 ఉత్పత్తిలో కొంత ఆలస్యం ఏర్పడింది.ఫాక్స్‌కాన్ ఈ అడ్డంకిని అధిగమించడానికి తైవాన్‌తో సహా ఇతర దేశాల నుండి నిపుణులను నియమిస్తోంది. అయినప్పటికీ ప్రస్తుతం ఐఫోన్ 17 ఉత్పత్తి చిన్న స్థాయిలో మాత్రమే ప్రారంభమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా తయారీ సరఫరా గొలుసును చైనా నుండి దూరంగా తరలించే ప్రయత్నాలలో భాగంగా యాపిల్ భారతదేశాన్ని ఒక కీలక భాగస్వామిగా చూస్తోంది. దీని ఫలితంగా అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిలో భారతదేశం చైనాను అధిగమించింది. పరిశోధనా సంస్థ కెనాలిస్ ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో అమెరికా దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లలో 'మేడ్ ఇన్ ఇండియా' ఫోన్ల వాటా 44 శాతానికి పెరిగింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది కేవలం 13 శాతం మాత్రమే ఉంది. మరోవైపు ఇదే కాలంలో చైనా వాటా 61 శాతం నుండి 25 శాతానికి పడిపోయింది.భారత ప్రభుత్వం దేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఇండియా ఐఫోన్ తయారీ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. మార్కెట్ పరిశోధనా సంస్థ కెనాలిస్ ప్రకారం, 2025 జనవరి నుండి జూన్ వరకు భారతదేశంలో 2.39 కోట్ల ఐఫోన్‌లు తయారయ్యాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 53 శాతం అధికంగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో (జనవరి-జూన్) ఐఫోన్ తయారీ సంఖ్య 1.50 కోట్లు ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన 52 శాతం వృద్ధి నమోదైంది. అమెరికాలో అమ్ముడవుతున్న మొత్తం ఐఫోన్‌లలో 78 శాతం భారతదేశంలోనే తయారవుతున్నాయి. పరిశోధనా సంస్థ సైబర్ మీడియా రీసెర్చ్ ప్రకారం, భారతదేశం నుండి ఐఫోన్ ఎగుమతులు 2.28 కోట్ల యూనిట్లకు పెరిగాయి. భారత్‌లో యాపిల్ తన ఉత్పత్తిని వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తున్నాయి. హైటెక్ అసెంబ్లీ లైన్‌లను చైనా ఇంజనీర్లు నిర్వహించి, భారతీయ కార్మికులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ కీలకమైన సహకారం కోసం ఉత్పత్తికి ఆటంకాలు కలగకుండా భారత ప్రభుత్వం చైనా ఇంజనీర్లకు వీసా సౌకర్యాలను కూడా కల్పించింది. ఈ చర్యలు భారతదేశం గ్లోబల్ టెక్నాలజీ తయారీ రంగంలో ఒక శక్తిగా ఎదగడానికి దోహదపడుతున్నాయి.

# దులీప్ ట్రోఫీ షెడ్యూల్ ఖరారు




ముంబై: ప్రతిష్ఠాత్మమైన దులీప్ ట్రోఫీకి ఆగస్టు 28న తెరలేవనుంది. ఈ టోర్నీకి సంబంధించి షెడ్యూల్‌ను బిసిసిఐ విడుదల చేసింది. ఆగస్టు 28న ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్ పోటీల్లో నార్త్‌జోన్‌తో ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్‌తో నార్త్ ఈస్ట్ జోన్ తలపడుతాయి. ఇక సెప్టెంబర్ 4 నుంచి ఏడు వరకు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. సౌత్ జోన్, వెస్ట్ జోన్ టీమ్‌లు నేరుగా సెమీస్‌కు అర్హత సాధించాయి. క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో విజయం సాధించి జట్లతో ఇది సెమీస్‌లో తలపడుతాయి. మరోవైపు దులీప్ ట్రోఫీ ఫైనల్ సమరం సెప్టెంబర్ 11 నుంచి 15 వరకు బెంగళూరు వేదికగా జరుగుతుంది.కాగా, దులీప్ ట్రోఫీకి సంబంధించిన క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు కూడా బెంగళూరులోనే జరుగనున్నాయి. బిసిసిఐ సెంటర్ ఫర్ ఎక్సెలెన్సీ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. కాగా, దులీప్ ట్రోఫీలో పాల్గొనే జట్లను ఇప్పటికే ప్రకటించారు. సౌత్ జోన్ టీమ్‌కు తిలక్ వర్మ, నార్త్ ఈస్ట్ జోన్‌కు జొనాథన్, సెంట్రల్ జోన్‌కు ధ్రువ్ జురెల్, ఈస్ట్ జోన్ అభిమన్యు ఈశ్వరన్, నార్త్‌జోన్ అంకిత్ కుమార్, వెస్ట్ జోన్‌కు శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.ప్రతిష్ఠాత్మమైన దులీప్ ట్రోఫీకి ఆగస్టు 28న తెరలేవనుంది. ఈ టోర్నీకి సంబంధించి షెడ్యూల్‌ను బిసిసిఐ విడుదల చేసింది. ఆగస్టు 28న ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్ పోటీల్లో నార్త్‌జోన్‌తో ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్‌తో నార్త్ ఈస్ట్ జోన్ తలపడుతాయి. ఇక సెప్టెంబర్ 4 నుంచి ఏడు వరకు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. సౌత్ జోన్, వెస్ట్ జోన్ టీమ్‌లు నేరుగా సెమీస్‌కు అర్హత సాధించాయి. క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో విజయం సాధించి జట్లతో ఇది సెమీస్‌లో తలపడుతాయి. మరోవైపు దులీప్ ట్రోఫీ ఫైనల్ సమరం సెప్టెంబర్ 11 నుంచి 15 వరకు బెంగళూరు వేదికగా జరుగుతుంది. కాగా, దులీప్ ట్రోఫీకి సంబంధించిన క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు కూడా బెంగళూరులోనే జరుగనున్నాయి. బిసిసిఐ సెంటర్ ఫర్ ఎక్సెలెన్సీ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. కాగా, దులీప్ ట్రోఫీలో పాల్గొనే జట్లను ఇప్పటికే ప్రకటించారు. సౌత్ జోన్ టీమ్‌కు తిలక్ వర్మ, నార్త్ ఈస్ట్ జోన్‌కు జొనాథన్, సెంట్రల్ జోన్‌కు ధ్రువ్ జురెల్, ఈస్ట్ జోన్ అభిమన్యు ఈశ్వరన్, నార్త్‌జోన్ అంకిత్ కుమార్, వెస్ట్ జోన్‌కు శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

## క్రీడలు

# సరికొత్త చరిత్ర సృష్టించిన షకీబ్ అల్ హసన్



బంగ్లాదేశ్ ఆటగాళ్లలో ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్‌కి (%వాష్ట్రుఎఅఎ'చాశ్రీ ఝఝఅ%) మంచి ఫ్యాన్ బేస్ ఉంది. స్వదేశంలోనే కాదు ఇతర దేశాల్లోనూ అతన్ని ఇష్టపడతారు. అయితే తాజాగా షకీబ్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 2006 నుంచి టి-20 క్రికెట్ ఆడుతున్న షకీబ్.. ప్రస్తుతం జరుగుతున్న కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో అరుదైన ఘనత సాధించాడు. టి-20 ఫార్మాట్‌లో 7వేలం పరుగులు, 500ం వికెట్లు తీసిన ఆటగాడిగా అతను రికార్డు సృష్టించాడు.

ఈ లీగ్‌లో అంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ జట్టు తరఫున షకీబ్ (%వాష్ట్రుఎఅఎ'చాశ్రీ ఝఝఅ%) ఆడుతున్నాడు. సర్ వివ్ రిచర్డ్స్ స్టేడియంలో సెయింట్ కిట్స్ అండ్ నెవీస్ పైరెట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన షకీబ్ తన జట్టుకు విజయాన్ని అందించాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లలో కేవలం 11 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్టును కోలుకోలేని దెబ్బ తీశాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌లో 18 బంతులు ఎదురుకొని 25 పరుగులు చేశాడు. ఫలితంగా ఫాల్కన్స్ జట్టు 2 బంతులు మిగిలి ఉండగానే ఈ మ్యాచ్‌లో విజయం సాధించింది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన షకీబ్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆవార్డు దక్కింది.ఈ మ్యాచ్‌లో తీసిన మూడు వికెట్లతో టి20 క్రికెట్‌లో 500 వికెట్ల మైలురాయిని షకీబ్ చేరుకున్నాడు. రషీద్ ఖాన్, బ్రావో, నరైన్, ఇమ్రాన్ తాహిర్ తర్వాత ఈ రికార్డును చేరుకున్న ఐదో బౌలర్‌గా షకీబ్ నిలిచాడు. అంతేకాక.. పొట్టి ఫార్మాట్‌లో 500ం వికెట్లు, 7000ం పరుగులు తీసిన ఆటగాడిగా నిలిచాడు.

సత్యమేవ జయతే



# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ణా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు



ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్దతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉ ండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఋ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.



**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే అవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింధ్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉ న్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టుకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉ ండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.